మద్యం షాపుల నిర్వహణకు రిజర్వేషన్ల కేటాయింపు

ఎస్సీలకు 9. బీసీ గౌడకులస్తుకు 16 దుకాణాలు

డ్రా నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : జిల్లాలో మద్యం షాపుల నిర్వహణకు ఎస్సీ, బీసీ గౌడ కులస్తుల రిజర్వేషన్ ఎంపిక కోసం గురువారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్ ఆధ్వర్యంలో వీడి యోగ్రఫీ మధ్య ఎస్సీ అభివృద్ధి, బీసీ అభివృద్ధి శాఖల అధికారుల సమక్షంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ డ్రా నిర్వహించారు. జిల్లాలో 93 మద్యం దుకాణాలు ఉండగా అందులో9 ఎస్సీలకు 16 గౌడ కులస్తులకు లాటరీ ద్వారా షాపులను ఎంపిక చేసి అమోదానికి రాష్ట్ర ప్రొహిబిషన్‌అండ్‌ఎక్సైజ్ శాఖ కమిషనర్‌కు పంపిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసమూర్తి, జిల్లా ఎస్సీ, బిసి అభివృద్ధి అధికారి కవిత, మురళి, ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య

పాపన్నపేట, ఆగస్టు 3, ప్రభాతవార్త: ఐపిఎల్ బెట్టింగ్‌కు పాల్పడి డబ్బులు పోగొట్టుకుని మనోవేదనకు గురైన యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని పొద్చన్‌పల్లి తండా శివారులో చోటు చేసుకుంది. ఎస్ఐ మహిపాల్‌రెడ్డి కథనం ప్రకారం ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. తండాకు చెందిన పాల్యా మురళి (19) ఢిల్లీలోని ఓ కళాశాలలో బిఎస్సీ అగ్రికల్చర్‌లో విద్యను చదువుకుంటున్నాడన్నారు. గత ఏడాది జరిగిన ఐపిఎల్ క్రికెట్ బెట్టింగ్‌లో పాల్గొని డబ్బులు పెద్ద మొత్తంలో పోగొట్టు కున్నాడన్నారు. డబ్బులు పోయినప్పటి నుంచి ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ మనోవేదనకు గురై జీవితంపై విరక్తి చెందిన జులై 24న ఢిల్లీ నుంచి గ్రామానికి చేరుకుని బుధవారం ఉదయం ఇంట్లో నుంచి అటవీ ప్రాంతానికి చేరుకుని ఓ చెట్టుకు తువ్వాలుతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. రాత్రి సమయంలో అటుగా వెళ్లిన వారు గమనించి విషయాన్ని కుటుంబ సభ్యులకు మాచారం అందించారని, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

సిద్దిపేటలో సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావుల చిత్ర పటాలకు పాలాభిషేకం చేస్తున్న సుడా చైర్మన్ రవీందర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు

రైతు రుణమాఫీపై సంబరాలు

సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావుల చిత్ర పటాలకు పాలాభిషేకాలు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి/బెజ్జంకి/కోహేడ/నంగునూర్/ సిద్దిపేట రూరల్, ఆగస్టు 3, ప్రభాతవార్త : సిఎం కెసిఆర్ రైతు రుణమాఫీ కోసం తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తూ జిల్లా వ్యాప్తంగా బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పెద్దయెత్తున్న సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావుల చిత్ర పటాలకు గురువారం పాలాభిషేకాలు నిర్వహించి స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సిఎం కెసిఆర్, మంత్రి హరీష్ రావులకు, బిఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా నినాదాలు హోరెత్తించారు. బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు రైతులతో కలిసి జిల్లా కేంద్రంతో పాటు గ్రామా గ్రామాన రైతు రుణమాఫీని స్వాగతిస్తూ పాలాభిషేకాలు నిర్వహించారు.

సిద్దిపేటలో..

రైతుల కోసం పరితపించే నాయకుడు సిఎం కెసిఆర్ అని సిద్దిపేట సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి అన్నారు. సిఎం కెసిఆర్ రైతులకు రుణమాఫీ చేస్తామని ప్రకటించడంతో హర్షం వ్యక్తం చేస్తూ సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి రైతు వేదికతో పాటు జిల్లా కేంద్రంలోని బిజెఆర్ చౌరస్తాలో సిద్దిపేట అర్బన్, సిద్దిపేట రూరల్ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతుల అధ్వర్యంలో సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావుల చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయాన్ని పండుగలాగా చేసిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు చింతల శ్రీనివాస్ యాదవ్, శ్రీహరిగౌడ్, బాల్‌రంగం, మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, ఎద్దు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

చిన్నకోడూరులో..

సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావులు రైతుల పక్షపాతి అని జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ అన్నారు. దేశానికి అన్నం పెట్టే విధంగా తెలంగాణ రైతులు ఎదిగినట్లు తెలిపారు. చిన్నకోడూరు మండల పరిధిలోని మాచాపూర్‌లో గురువారం రైతు రుణమాఫీ చేయడంతో హర్షం వ్యక్తం చేస్తూ సిఎం కెసిఆర్, మంత్రి హరీష్ రావుల చిత్ర పటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా అమె మాట్లాడుతూ రైతుల కళ్ళల్లో అనందరం చూడడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు కాముని ఉమేష్‌చంద్ర, ఇట్టబోయిన శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు వెంకటేశం, బాబు, శ్రీనివాస్, నవీన్, జమున ఎల్లయ్య,మధుసూదన్‌రెడ్డి, రాజారెడ్డి, రాజిరెడ్డి, యాదయ్య, గడ్డం వెంకటరెడ్డి, రైతులు పాల్గొన్నారు. కాగా చిన్నకోడూరు. చంద్లాపూర్‌లో రైతు వేదిక వద్ద సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావుల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. అలాగే చిన్నకోడూరు మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వద్ద బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కాముని శ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కాముని ఉమేష్‌చంద్ర, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు ఇట్టబోయిన శ్రీనివాస్ అధ్వర్యంలో స్వీట్లు పంచుకొని సంబరాలు నిర్వహించారు.

బెజ్జంకిలో..

రైతులకు ఎల్లప్పుడూ బిఆర్ఎస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాకాల మహిపాల్‌రెడ్డి అన్నారు. సిఎం కెసిఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు రుణమాఫీ చేయడంతో మండల కేంద్రంలో సిఎం కెసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,పార్టీ శ్రేణులు లింగాల నిర్మల, కనగండ్ల కవిత, కచ్చు చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

కొహేడలో..

మండల పరిధిలోని తంగళ్లపల్లి గ్రామంలో రైతు రుణమాఫీని స్వాగతిస్తూ రైతుబంద్ సమితి అధ్యక్షులు బండమీది రాజమౌళి అధ్వర్యంలో టపాసులు పేల్చి, స్వీట్లు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. రైతు రుణమాఫీ చేసిన సిఎం కెసిఆర్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాము నాగేశ్వరి శ్రీకాంత్, కోనే శేఖర్, పిల్లి సంపత్‌కుమార్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, మనోహర్, గోపాల్‌రెడ్డి, రాజేందర్, భాస్కర్, సురేష్, శ్రీనివాస్, మహేందర్, లక్ష్మణ్, సంపత్, నరేష్, యాదగిరి, రైతులు పాల్గొన్నారు.

నంగునూర్‌లో..

మండల పరిధిలోని పాలమాకుల, నంగునూర్, ముండ్రాయి, రాజగోపాల్‌పేట, జెపి తండా, గట్లమల్యాల, నర్మేట తదితర గ్రామాల్లో సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావు చిత్ర పటాలకు పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,పార్టీ శ్రేణులు వంగ నాగిరెడ్డి, తడిసిన ఉమావెంకట్‌రెడ్డి, సారయ్య, సోమిరెడ్డి, అనుగోని లింగంగౌడ్, జాప శ్రీకాంత్‌రెడ్డి, దువ్వల మల్లయ్య, వేముల వెంకటరెడ్డి, సంగు పురేందర్ తదితరులు పాల్గొన్నారు.

టేక్మాల్‌లో పుంజుకుంటున్న కాంగ్రేస్

అధికార పార్టీ అసమ్మతి నాయకుల చూపు దామోదరుడి వైపు..! కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు ప్రత్యేక దృష్టి

టేక్మాల్, ఆగస్టు 3, ప్రభాతవార్త: అసెంబ్లీ ఎన్నికల్లో స్థానిక నినాదంతో భారిలో నిలిచిన అభ్యర్థి ప్రస్తుత ఎమ్మెల్యే క్రాంతికిరణ్‌కు టేక్మాల్ మండలంలో అధిక మెజార్టీని కట్టబెట్టింది. దీంతో కొంతమంది కాంగ్రెస్ శ్రేణులు పార్టీని వీడి అధికార పార్టీ తీర్థం పుచ్చుకున్న సంగతి తెల్సిందే. కాంగ్రెస్ పార్టికి కంచు కోటగా ఉన్న టేక్మాల్ మండలాన్ని ఎలాగైనా తిరిగి పార్టికి పూర్వవైభవం తెచ్చేందుకు దృష్టి సాధించిన విషయం తెల్సిందే. పల్లె పల్లెకు కాంగ్రెస్ కార్యక్రమం పేరిట పార్టీని పటిష్ట పరిచేందుకుగాను ప్రత్యేక ప్రణాళికలు రూపొందించినట్లు తెలుస్తొంది. కార్యకర్తలెవ్వరు భయపడొద్దు నేనుంటానంటూ మాజీ మంత్రి దామోదర్ రాజనర్సింహ సమావేశాలు ఏర్పాటు చేసి కార్యకర్తలకు భరోసా కల్పిస్తూ కార్యకర్తల్లోననూతనోత్తేజం నింపడంతో కార్యకర్తలు పార్టీ పటిష్టతకు కృషి చేసేందుకుగాను ప్రభుత్వ వ్యతిరేఖతను ఎండగట్టేందుకుగాను ముందుకు భారీగా తరలి వస్తున్నారు. సోషల్ మీడియాను వేదికగా మార్చుకొని ఇరు పార్టీల నాయకులు ప్రభుత్వ వ్యతిరేకవిధానలపై కామెంట్లు చేసుకుంటున్నారు. ఇందులో భాగంగానే ప్రభుత్వ పనితీరు ఎండగట్టే కార్యక్రమానినికి శ్రీకారం చూట్టారు. దళితబంధు పథకం గ్రామానికి జనభా ప్రతిపాదికన దళితబంధు యూనిట్లు అందజేసేందుకు తెలంగాణ ప్రభుత్వం అమోదం తెల్పింది. ఆయా గ్రామాల్లోనదళితబంధు పథకం ఇస్తే అందరికి లేదంటే మా ఉరికి వద్దు ప్రశాంతత ముద్దు అంటూ మండల పరిధి లోని ఆయా గ్రామల్లోనదళితులందరు ఐక్యత రాగాన్ని ఆలపించడంతో అధికార పార్టీ నాయకులు తల పట్టుకుంటున్నారు. టేక్మాల్ మండల బిఆర్ఎస్ అసమ్మతి నాయకులు ఎమ్మెల్యే క్రాంతికిరణ్‌కు టికెట్టు వస్తే తాము ఎలాగో వెళ్లేది లేదు, ప్రస్తుతం పార్టీలో ఉన్నాం అయిన ఆయన మనల్ని చెరదియ్యరు అని అధికార పార్టీ అసంతృప్తి నాయకులు ఎమ్మెల్యేకు దూరమై మాజీ మంత్రి దామోదర్ రాజ నర్సింహతో టచ్‌లో ఉన్నట్లు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీని వీడి అధికార పార్టీ తీర్థం పుచ్చుకున్న నాయకులు, కార్యకర్తలకు పార్టీలో ప్రాధాన్యత లేక పోవడంతో సొంతగూటికి చేరడం తథ్యం అని అనుకుంటున్నారు. మరి కొంత మంది నాయకులు అయిష్టతతో పార్టీలో కొనసాగుతున్నారని సొంతగూటికి చేరే వాళ్లతో ఫోన్లోసంచర్చలు జరుగుతున్నట్లు తెల్సింది. మండలంలో బిజిపి కార్యక్రమాలు పెద్దగా మండలంలో లేవనే చెప్పోచ్చు. బాబుమోహన్‌కు టికెట్టు ఇస్తే కష్టమేనంటూ కార్యకర్తలు మౌనంగా ఉంటున్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల కార్యక్రమాలతో మండలంలో రాజకీయా వేడి రాజకుంది. దీంతో టేక్మాల్ మండలంలో రాజకీయాలు రంగులు మారుతున్నాయని అనడంలో సందేహం లేదు. ప్రస్తుత టేక్మాల్ మండల రాజకీయాల దుస్థితి.

వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ విజయం సాధించాలని ప్రభుత్వం ఇచ్చే రాయితీలను, సంక్షేమ పథకాలతో అధికార పార్టీ ఆయా కార్యక్రమాలతో ప్రజల ముందుకు వెళ్తుంటే, ప్రభుత్వ కల్లబొల్లి మాటలను నమొద్దు నట్టేట ముంచుతారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నంటిని నేరవేర్చ లేదని చెబుతూ పల్లె పల్లెకు కాంగ్రెస్ అంటూ మాజీ మంత్రి దామోదర రాజనర్సింహ, కూతురు త్రిష పర్యటనల్లో ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధాలను వివరించి చెబుతూ కాంగ్రెస్ పార్టీలోకినకార్యకర్తల చేరికలు చేయడంతో టేక్మాల్ మండలంలో రాజకీయ వేడి రాజు కుంటుంది. దీంతో గ్రామాల్లోనరచ్చబండ ముచ్చట్ల ఎన్నికలు రాక ముందే జోరుగా సాగుతున్నాయి.

బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలలో చేరుతున్న తదితర పార్టీల నాయకులు (ఫైల్)

రాబోయే శాసనసభ ఎన్నికలకు సిద్ధ కావాలి

విజయవంతం చేయడానికి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలి : కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్

ఇందూరు కాలేజీలో సీపీ శ్వేతతో కలిసి కౌంటింగ్ కోసం కేంద్రాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : రాబోయే శాసనసభ సాధారణ ఎన్నికలను విజయవంతం చేయడానికి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ కోరారు. జిల్లా కలెక్టరేట్‌లో గురువారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో గల సిద్దిపేట, హుస్నాబాద్, దుబ్బాక, గజ్వేల్ శాసనసభ నియోజకవర్గ పరిధిలో గల ఎన్నికల పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాల షిఫ్టింగ్, నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, నూతన ఓటరు నమోదు, ఎన్నికల సందర్భంగా పొలిటికల్ పార్టీలు పాటించాల్సిన అంశాలపై చర్చించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రానున్న శాసనసభ సాధారణ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు ఎన్నికల అధికారులకు సహకరించాలన్నారు. 1500కు మంచి ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలలో అదనపు ఓటర్ల కోసం కొత్త పోలింగ్ కేంద్రాలను షిఫ్ట్ చేశామని తెలిపారు. కలెక్టరేట్ పక్కన నూతనంగ నిర్మిస్తున్న ఈవీఎం గోడౌన్స్‌లోకి ఎన్నికల అనంతరం ఎన్నికల సామాగ్రిని తరలిస్తామన్నారు. జిల్లాలోని 4 నియోజకవర్గ పరిధిలోని ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను జిల్లా కేంద్రంలోని ఇందూరు ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తామన్నారు. ముసాయిదా ఓటరు జాబితాను ఈనెల 21న ప్రచురిస్తామని తుది ఓటరు జాబితాను అక్టోబరు 4న ప్రకటిస్తామని 2023 అక్టోబర్ 1 నాటికి 18 యేండ్లు నిండిన వారు నూతన ఓటర్ కార్డు కోసం నివాస స్థలం మార్పు, నేమ్, కరెక్షన్, వయస్సు కరెక్షన్‌లకు సెప్టెంబర్ 19వ వరకు ఫామ్ 6, ఫామ్ 7 ఫామ్ 8ల ద్వారా అన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ వెయ్యి మంది ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రం ఉండేలా ఎన్నికల సంఘానికి నివేదించాలన్నారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు గరిమా అగర్వాల్, శ్రీనివాస్‌రెడ్డి, అర్డీఓలు రమేష్, బెన్ షాలేం, బన్సీలాల్, అధికారులు రామేశ్వర్, శ్రీనివాస్, వివిధ పార్టీల నాయకులు మోహన్‌లాల్, ఎం.డి. ఇమామ్, బోగి శ్రీనివాస్, సురేష్, యాదగిరి, జ్యోతిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కౌంటింగ్ కేంద్రాల పరిశీలన

రాబోయే శాసనసభ సాధారణ ఎన్నికల కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటుకు జిల్లా కేంద్రంలోని ఇందూరు కాలేజీని జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ గురువారం సీపీ శ్వేతతో కలిసి పరిశీలించారు. సిద్దిపేట నియోజకవర్గానికి సంబంధించి రిసెప్షన్, స్ట్రాంగ్ రూమ్, ఓట్ల లెక్కింపునకు డి బ్లాక్‌ను, హుస్నాబాద్ సీ బ్లాక్, గజ్వేల్ ఇ బ్లాక్, దుబ్బాక ఏ బ్లాక్‌లను పరిశీలించి వాటికి అనుగుణంగా అయా బ్లాక్‌లలో రూములను సిద్ధం చేయాలని మున్సిపల్ ఇంజనీర్లను అదేశించారు. పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలన్నారు. సీసీ కెమోరాలతో పాటు పటిష్టమైన బందోబస్తుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. అర్డీఓ రమేష్, ఏసీపీ కేతినేని సురేందర్‌రెడ్డి, సీఐ భానుప్రకాష్, మున్సిపల్ కమిషనర్ సంపత్‌కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ రాజు పాల్గొన్నారు.

విద్యార్థులకు నట్టల నివారణ మందు బిళ్లల పంపిణీ

డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ శంకర్

హద్నూర్ కళాశాలలో నట్టల నివారణ గోళీలను విద్యార్థులకు వేస్తున్న డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ శంకర్

న్యాల్‌కల్, ఆగస్టు 3, ప్రభాతవార్త: చిన్నారుల బాల్యాన్ని నులిపేసునతన్న నూతి పురుగల (నట్టల) నివారణకు 19 సంవత్సరాల లోపు వారు విధిగా అబ్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని డిప్యూటీ డిఎం అండ్‌హెచ్‌ఓ డాక్టర్ శంకర్ అన్నారు. మండల కేంద్రమైన న్యాల్‌కల్, మిర్జాపూర్(బి), హద్నూర్ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులకు నట్టల నివారణపై అవగాహన కల్పించారు. హద్నూర్ కళాశాలలో డాక్టర్ శంకర్ విద్యార్థులు మందు బిళ్లలను అందచేశారు. న్యాల్‌కల్‌లోని కస్తూర్బా గాంధీ, మిర్జాపూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, హద్నూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమాల్లో వైద్యులు వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆయా కార్యక్రమాల్లో డాక్టర్ శ్వేతప్రియ, సిహెచ్‌ఓ రవికుమార్, మొగులయ్య, గోపిరాజ్, మల్కాపురం మల్లికా ర్జున్, మార్త, శామల, జయలక్ష్మి, ఆయా పాఠశాల, కళాశాల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో కారును ఇంటికి పంపడమే లక్ష్యం

డిసిసి అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి

పాపన్నపేట, ఆగస్టు 3, ప్రభాతవార్త: సారు కారును (బిఆర్ఎస్) ఇంటికి పంపడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. మండల కేంద్రమైన పాపన్నపేటలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని మండల నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కంఠారెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో 120 రోజులు మాత్రమే ఉన్నందున పార్టీని అసెంబ్లి మెట్లు తట్టేలా ప్రతి కార్యకర్త కృతనిశ్చయంతో పని చేస్తున్నారన్నారు. బిఆర్ఎస్ ఎన్నికల సందర్భంగా చేసిన హామీలను నెరవేర్చని విషయాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఇంటికో ఉద్యగం అన్న కేసీఆర్ జిల్లాలో ఉద్యోగం కూడా ఇవ్వలేదని విచారం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన డిక్లరేషన్ చూసి యువకులు, రైతులు, మహిళలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారన్నారు. మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి కారు గుర్తును ఇంటికి పంపడానికి నియోజకవర్గ ప్రజలు సిద్ధంగ ఉన్నారని పేర్కొన్నారు. అంతకు ముందు గాంధరపల్లిలో చేపట్టిన గడప గడపకు కాంగ్రెస్‌కు మంచి స్పందన వచ్చిందన్నారు. గ్రామాల్లో డ్రైనేజి, ఒక్క డబుల్ బెడ్ రూం ఇల్లు ఒకటి కూడా ఇవ్వలేదని విచారం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆబేద్ హుస్సేన్, కుమ్మరి విఠల్‌లకు తిరుపతిరెడ్డి నియామక పత్రాలను అందచేశారు.

కాంగ్రెస్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న జిల్లా అధ్యక్షులు కంటరెడ్డి తిరుపతిరెడ్డి

కాంగ్రెస్‌లో చేరిన నాయకులు

గాంధరపల్లి మాజీ సర్పంచ్ విఠల్, మాజీ ఏడుపాయల డైరెక్టర్ కుమ్మరి పోచయ్య, ఆరేపల్లి నాగేశ్వర్‌రావులు కాంగ్రెస్ పార్టీలో చేరగా కంఠారెడ్డి తిరుపతిరెడ్డి పార్టీ ఖండువాలు కప్పి స్వాగతం పలికారు. కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి డిసిసి అధికార ప్రతినిధి శ్రీకాంత్‌అప్ప, మాజీ జడ్పీటిసి సభ్యులు మల్లప్ప, జిల్లా నాయ కులు విఠలక్షప్ప, ప్రేమ్‌కుమార్, మండల నాయకులు ఖలిమియా, శ్రీకాంత్‌రెడ్డి, ఎంపి టిసి సభ్యులు ఆకుల శ్రీనివాస్, రమేష్ గౌడ్, శ్రీధర్, రాజశేఖర్, సతీష్ అప్ప పాల్గొన్నారు.

గత సంవత్సరం పంట నష్టపోయిన రైతులకు నిధులు విడుదల : కలెక్టర్

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లాకలెక్టర్ డాక్టర్ ఎ.శరత్

సంగారెడ్డి బ్యూరో ఆగస్టు 3,ప్రభాతవార్త: గత సంవత్సరం మార్చినెలలో కురిసిన అధిక వానలు,వడగళ్ళ వానలతో జిల్లాలో జరిగిన పంటనష్టానికి సంబంధించి జిల్లాకు రూ.4కోట్ల4లక్షల77వేలు నిధులను రాష్ట్రప్రభుత్వం విడుదల చేసిం దని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్ తెలిపారు.గురువారం వ్యవసా యశాఖ అధికారులు, బ్యాంకర్లతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ పంటనష్టపోయిన రైతులకు ఎకరాకు పదివేల చొప్పున మంజూరు చేసిందని అన్నారు.డబ్బులు లబ్దిదారుల బ్యాంకు ఖాతలలో జమఅయ్యేల చర్యలు తీసుకోవాలని సంబందిత అధికారులను ఆదేశించారు. ఎలాంటి జాప్యం జరగకుండా బ్యాంకర్లు రైతులకు డబ్బులు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ మాధురి, డిఆర్ఓ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

వీరశైవులను ఓబిసిలో చేర్చాలి : టిపిసిసి ఉపాధ్యక్షులు

మనూర్/నారాయణఖేడ్, ఆగస్టు 3, ప్రభాతవార్త: వీరశైవ లింగాయత్‌లను ఓబిసిలో చేర్చాలని గత 14 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నా ప్రభుత్వాలకు పట్టింపులేకపోవడం విడ్డూరంగా ఉందని టిపిసిసి ఉపాధ్యక్షులు, మాజీ ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన మహా దర్నాలో సురేష్‌కుమార్ శెట్కార్ పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం రెండ సంవత్సరాల క్రితం కేంద్రానికి నివేదిక పంపినా ఇప్పటి వరకు కేంద్రానికి చలన రాకపోవడం విస్మయంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వీరశైవులను ఓబిసిలో చేర్చితే విద్యార్థులు ఉన్నత చదువుల కొరకు, ప్రభుత్వ ఉద్యోగాల కొరకు, కేంద్ర ఉద్యోగాల రిజర్వేషన్ అందుకోలేకపోతున్నారని గుర్తు చేశారు. ఇప్పటికైన కేంద్ర ప్రభుత్వం వీరశైవులను ఓబిసిలో వచ్చే సార్వత్రిక ఎన్నికల లోపు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

గ్రామ పంచాయతీకి తాళం వేసిన డబుల్ బెడ్ రూం ఆశావాహులు

బెజ్జంకి, ఆగస్టు 3, ప్రభాతవార్త : ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు బేగంపేట గ్రామంలో డబుల్ బెడ్ రూంలను నిర్మిం చేదుకు 2018లో శంకుస్థాపన చేయగా 2019లో గ్రామంలోని 25 మంది లబ్దిదారులను ఎంపిక చేసినట్లు తెలిపి ఎలాంటి నిర్మాణాలు చేపట్టకపోగ డబుల్ బెడ్ రూం నిర్మాణాలకు కేటాయించిన భూమిని ఇప్పుడు మార్కెట్ యార్డుకు కేటాయించాలని నిర్ణయిస్తూ గ్రామ పంచాయతీ పాలకవర్గం తీర్మాణం చేయడాన్ని నిరసిస్తూ గురువారం డబుల్ బెడ్ రూం ఆశావాహులు గ్రామ పంచాయతీ కార్యాలయానికి తాళం వేసి పంచాయతీ కార్యాలయం ఎదుట బైటాయించారు. వెంటనే స్పందించిన సర్పంచ్ మార్కెట్ యార్డు నిర్మించేందుకు తీర్మాణం చేసిన పత్రాన్ని వారి ముందే చింపివేయడంతో అందోళన విరమించారు. ఈ విషయంపై ఎమ్మెల్యే వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని గతంలో ప్రభుత్వం కేటాయించిన స్థలంలో డబుల్ బెడ్ రూంలను నిర్మించి పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. కాగా ఆందోళన కారులకు అఖిల పక్ష నాయకులు సంఘీ భావం ప్రకటించారు. అనంతరం డి ప్యూటి తహశీల్దార్‌కు వినతి పత్రం అందించారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్య క్షులు ముక్కిస రత్నాకర్‌రెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్, బిఎస్‌పి నాయకులు నరేష్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్యాలయానికి తాళం వ

పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయాలి

-డిప్యూటీ డిఎంహెచ్‌వో డాక్టర్ విజయ నిర్మల

కొల్చారం, ఆగస్టు 3 ప్రభాతవార్త: 1 నుండి 19 ఏళ్ల లోపు పిల్లలకు సంవత్సరంలో రెండుసార్లు ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ విజయనిర్మల, డీఐవో డాక్టర్ మాధురి, డాక్టర్ రమేష్ నాయక్ అన్నారు. గురువారం నులిపురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని కొల్చారంలోని సాంఘిక సంక్షేమ గురుకులపాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1 నుండి 2 సంవత్సరాలలోపు పిల్లలకు సగం మాత్ర వేయాలన్నారు. సంవత్సరంలో రెండు సార్లు ఫిబ్రవరి, ఆగస్టులో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. 2016లో చేసిన సర్వే ప్రకారం తెలంగాణలో 65 శాతం నులి పురుగుల వ్యాధి ఉందని తేలగా, 2022లో చేసిన సర్వే ద్వారా 1 శాతానికి చేరినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గణేష్‌రెడ్డి, ప్రిన్సిపాల్ జయలక్ష్మీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పిల్లల్లో నట్టల నివారణకు మాత్రలు వేసుకోవాలి

విద్యార్థులకు యూనిఫామ్‌లను అందజేస్తున్న దృశ్యం

కొల్చారం, ఆగస్టు 3 ప్రభాతవార్త: పిల్లల్లో నట్టల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని ఎంపీపీ మంజుల కాశీనాథ్, రంగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ సుదర్శన్‌లు అన్నారు. గురువారం ఎనగండ్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు నట్టల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. అలాగే విద్యార్థులకు రెండవ దఫా యూనిఫామ్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ మంజుల కాశీనాథ్, రంగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ సుదర్శన్‌లు హాజరై విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల్లో నట్టల నివారణకు ఆల్బెండజోల్ మాత్రులు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టి వెంకటరాజు, ఏఎన్ఎం మంజుల, ఎనగండ్ల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్, ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు వస్తే తప్ప రుణమాఫీ గుర్తుకురాలేదా?

-పిసిసి డెలిగేట్ సభ్యుడు మాదాడి జశ్వంత్‌రెడ్డి

మాట్లాడుతున్న మాదాడి జశ్వంత్‌రెడ్డి

గజ్వేల్, ఆగస్టు 3 (ప్రభాతవార్త): ఎన్నికలు వస్తే తప్ప రైతు రుణమాఫీ కెసిఆర్‌కు గుర్తురాలేదా అని పిసిసి డెలిగేట్ సభ్యుడు మాదాడి జశ్వంత్ రెడ్డి, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు బాలకృష్ణారెడ్డి విమర్శించారు. గురువారం పట్టణంలోని జశ్వంత్‌రెడ్డి నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికలు వస్తే తప్ప ప్రజా సంక్షేమం గుర్తుకురాదా అని అన్నారు. రైతు రుణమాఫీ ఏవిధంగా చేస్తారో రైతులకు వివరించాలన్నారు. అమలు కాని హామీలు ఇస్తూ ప్రజలను ఆశల పల్లకిలో ముంచుతున్న బిఆర్ఎస్‌కు ప్రజలే గుణపాఠం చెబుతారన్నారు. సిఎం కెసిఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న పలు మండలాలలో రైతులకు ఇప్పటివరకు రుణమాఫీ జరగలేదన్నారు. రుణమాఫీ కోసం బ్యాంకుల చుట్టూ తిరుగుతూ నానా అవస్తలు పడుతున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. కెసిఆర్ ప్రకటించిన రుణమాఫీ పథకాన్ని ఏకకాలంలో అమలుచేయాలని డిమాండ్ చేశారు. గజ్వేల్ మండల పరిధిలోని అక్కారం గ్రామంలో ఇప్పటి వరకు రైతులకు రుణమాఫీ అందలేదని, ఇది ఎంతవరకు సమంజసమన్నారు. అమలుకాని హామీలతో సిఎం కెసిఆర్ పబ్బం గడుపుతున్నారన్నారు. రైతులపై కపట ప్రేమ చూపుతూ ఎన్నికల సమయం దగ్గర పడడంతో రైతుల రుణమాఫీని తెరపైకి తెచ్చారన్నారు. గత తొమ్మిదేళ్ళ పాలనలో రైతులకు రుణమాఫీ చేయాలనే ఆలోచన ఎందుకు లేదని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో గజ్వేల్‌లో కాంగ్రెస్ జెండా ఎగురవేసి తీరుతామని, కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి మహిళా కార్యదర్శి మమతారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ కిసాన్‌సెల్ కార్యదర్శి మహ్మద్ అజ్గర్, దేవేందర్, కృష్ణరెడ్డి, నాగరాజు, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన నాయకులు

కమిషనర్‌కు జ్ఞాపికను అందిస్తున్న దృశ్యం

హుస్నాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త: హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలు తీసుకున్న రాజశేఖర్‌రు గురువారం స్ఫూర్తి అసోసియేషన్ అధ్యక్షుడు పందిల్ల శంకర్, 11వ వార్డు కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్, అలయన్స్ క్లబ్ జిల్లా కార్యదర్శి దూడం నాగభూషణం, గౌరిశెట్టి వీరేశంతోపాటు మరి కొంత మంది నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి స్ఫూర్తి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజ లకు అందుబాటులోఉంటూ పట్టణాభివృద్ధికి సహకరిస్తానారని శంకర్ తెలిపారు.

నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

జగదేవ్‌పూర్, ఆగస్టు 3 (ప్రభాతవార్త): మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలలో గురువారం విద్యార్థులకు జగదేవ్‌పూర్ పిహెచ్‌సి వైద్యాధికారి సత్యప్రకాష్ ఆధ్వర్యంలో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిపి బాలేషంగౌడ్ హాజరై విద్యార్థులకు మాత్రలను వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సత్యప్రకాష్ మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 1 నుండి 19 సంవత్సరాల వయస్సు పిల్లలు అందరికీ మాత్రలను పంపిణీ చేస్తున్నామని, మాత్రలను విద్యార్థులు తప్పకుండా వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొత్త లక్ష్మిశ్రీనివాస్‌రెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఉపేందర్‌రెడ్డి, పిహెచ్‌సి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్రీమతి, వైద్య సిబ్బంది జితేందర్‌రెడ్డి, రజనికుమారి, ఆశ వర్కర్లు స్వరూప, నిర్మల, కవిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎల్‌వోసి అందజేత

కొండపాక, ఆగస్టు 3, ప్రభాతవార్త : దుద్దెడ గ్రామానికి చెందిన ఫారుక్ అనే నిరుపేద వ్యక్తి కిడ్ని వ్యాధితో బాధపడుతు హైదరాబాద్‌లోని ఒ ప్రైవేటు అసుపత్రిలో వైద్యం చేయించుకొగా చికిత్స కోసం రూ॥ 4 లక్షలు ఖర్చు అవుతుందని వైదుయలు తెలిపారు. ఈ విషయన్ని తెలుసుకున్న మండల పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ మంత్రి హరీష్‌రావుకు తెలుపగా ఆయన స్పందిచి సీఎం సహాయనిధి నుండి రూ॥ 4 లక్షల ఎల్‌ఒసిని మంజూరి చేయించడన్నారు. గురువారం నూనె కుమార్ యాదవ్ ఫారుక్ తండ్రి ఇమామ్‌కు అ ఎల్‌ఒసిని అందించారు. నిరుపేద కుటుంబనికి అపద సమయంలో అండగా నిలిచిన మత్రి హరీష్‌రావుకు రుణపడి ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో చిక్కుడు భాను, పల్లె బాబు, మదార్, గోరేమియా తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయేతర భూములను క్రమబద్ధీకరించుకోండి

మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా

మెదక్ అర్బన్, ఆగస్టు 3 ప్రభాతవార్త: జిల్లాలో నోటరీ ద్వారా కొనుగోలు చేసిన వ్యవసాయేతర భూములను క్రమబద్ధీకరించుటకు రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం.84 ను 26-07-2023 న జారీ చేసిందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా, అదనపు కలెక్టర్ రమేష్‌లు సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని వివిధప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ కానీ, నోటరీ ద్వారా కొనుగోల చేసిన వారికి రాబోవు రోజుల్లో భూ వివాదాలకు తావివ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం.84ను జారీ చేసిందన్నారు. జీవో ప్రకవారం రిజిస్ట్రేషన్ కానీ, నోటరీ ముడిపడిఉన్న వ్యవసాయేతర భూములకు, కట్టడాలకు సంబంధించిన యజమానులు క్రమబద్ధీకరించుకోవటానికి సమీపంలో ఉన్న మీ సేవ సెంటర్ల ద్వారా దరఖాస్తులు సమర్పించుకోవచ్చని తెలిపారు. దరఖాస్తుతో పాటు భూమికి సంబంధించిన నోటరీ పత్రం, లింక్ డాక్యుమెంట్, ఆస్థి పన్ను రశీదు, కరెంట్ బిల్లు వంటి సంబంధిత డాక్యుమెంట్లను జత పరచవలసి ఉంటుందని తెలిపారు. వ్యవసాయేతర భూమి 125 గజాల లోపు నిర్మించి నటువంటి కట్టడాలకు స్టాంప్ డ్యూటీ మినహాయింపు ఉంటుందని, 125 గజాల నుండి గరిష్టంగా 3000గజాలకు సంబంధించిన వ్యవసాయేతర భూమి కొనుగోలు డాక్యుమెంట్‌లపై ప్రస్తుతం అమలులో ఉన్న స్టాంప్ డ్యూటీతో పాటు అదనంగా చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. ఆగస్టు ఒకటవ తేదీ నుండి మూడు మాసాల అమలులో ఉంటుందని తెలిపారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజర్షిషా

ఎస్ఐ మహమ్మద్ గౌస్‌ను సన్మానిస్తున్న దృశ్యం

నూతన ఎస్ఐ మహమ్మద్ గౌస్‌కు అభినందనల వెల్లువ

కొల్చారం, ఆగస్టు 3 ప్రభాతవార్త: అన్ని వర్గాల ప్రజల సహకారంతోనే శాంతి భద్రతల పరిరక్షణ సాధ్యం అవుతుందని ఎస్ఐ మహమ్మద్‌గౌస్ అన్నారు. కొల్చారం ఎస్ఐగా మహమ్మద్ గౌస్ నూతనంగా బాధ్యతలు చేపట్టడంతో పెద్దఎత్తున బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ యువ నాయకులు, కుల సంఘాలు, ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, యువజన సంఘాలు, ప్రజాప్రతినిధులు కొల్చారంలోని పోలీసు ఠాణాలో గురువారం ఎస్ఐ మహమ్మద్ గౌస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానిస్తున్నారు. కొల్చారం గ్రామ మైనార్టీ సోదరులు ఎస్ఐ మహమ్మద్‌గౌస్‌ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అలాగే రిటైర్డ్ ఉద్యోగి సంజీవరావు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ అంజయ్యలు ఎస్ఐ మహమ్మద్ గౌస్‌ను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మస్జీద్ ఇ మామ్ మహమ్మద్ ఇసాక్, హైమద్‌లు మాట్లాడుతూ కొల్చారం నూతనం ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన మహమ్మద్ గౌస్‌ను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మస్జీద్ ఇమామ్ మహమ్మద్ ఇసాక్, మున్ను, నజీర్, సమీర్, సాహెల్, బాబా, హైమద్, ఆయుబ్, ఖదీర్, ఖాలీమ్, అర్షద్, రియాజ్, సాహెల్, ఫెరోజ్, పాషా తదితరులు పాల్గొన్నారు.

కుక్కల బెడదను నివారించండి

హుస్నాబాద్ టౌన్, ఆగస్టు 3, ప్రభాతవార్త : కుక్కలు స్వైర విహారం చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని ఏఐఎస్‌బి జిల్లా నాయకులు గడిపె సుజిత్ అన్నారు. గురువారం పట్టణంలో కుక్కల బెడద నివారించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో నాయకులు శివకుమార్, శ్రీనివాస్, గణేష్, ప్రవీణ్ ఉన్నారు.

గజ్వేల్ అదనపు ఇన్‌స్పెక్టర్‌గా రంగకృష్ణ

గజ్వేల్ టౌన్, ఆగస్టు 3 (ప్రభాతవార్త): గజ్వేల్ అదనపు ఇన్‌స్పెక్టర్‌గా గురువారం రంగకృష్ణ బాధ్యతలు స్వీకరించారు. రంగకృష్ణ గతంలో ములుగు ఎస్ఐగా పనిచేస్తూ నెల రోజుల క్రితం సిఐగా పదోన్నతి పొందారు. అప్పటి నుండి ములుగులో కొనసాగుతూ గురువారం బదిలీపై గజ్వేల్ అదనపు ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. అనంతరం సిద్దిపేట సిపి శ్వేతను కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా సిపి శ్వేత అభినందించి పారదర్శకంగా విధులు నిర్వహించి శాంతిభద్రత సమస్యలు లేకుండా ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు.

ముదిరాజ్ మహాసభ జిల్లా యూత్ అధ్యక్షుడిగా తీగుళ్ళ సత్యం

తీగుళ్ళ సత్యంను సన్మానిస్తున్న ముదిరాజ్ సంఘం నేతలు

జగదేవ్‌పూర్, ఆగస్టు 3 (ప్రభాతవార్త): మండల పరిధిలోని అంతాయగూడ గ్రామానికి చెందిన సర్పంచ్ తీగుళ్ళ సత్యం ముదిరాజ్‌ను సిద్దిపేట జిల్లా ముదిరాజ్ మహాసభ యూత్ అధ్యక్షునిగా నియమిస్తూ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు బండ ప్రకాష్ ముదిరాజ్ నియామకపత్రం అందజేశారు. గురువారం జగదేవ్‌పూర్‌లో సత్యంను మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రాగుల రాజు, యూత్ అధ్యక్షుడు హేమ సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర అధ్యక్షుడు బండ ప్రకాష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొట్టాల యాదగిరిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ముదిరాజ్‌ల అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. అలాగే జిల్లా యూత్ కార్యదర్శి కొంపల్లి భానును సన్మానించారు. కార్యక్రమంలో మండల ముదిరాజ్ సంఘం ముఖ్య సలహాదారులు బలరాం, మండల ఉపాధ్యక్షుడు పిట్టల నర్సింలు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు లింగాల బిక్షపతి ముదిరాజ్, జగదేవ్‌పూర్ మాజీ సర్పంచ్ కరుణాకర్‌ముదిరాజ్, నాయకులు రాజయ్య, బాలయ్య, సుధాకర్, కొండయ్య, నరేష్, సుధాకర్, సిరియాల్, గణేష్, వెంకటేష్, చంద్రం, లక్ష్మణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతు, యూత్ డిక్లరేషన్‌లను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

-యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాకేష్ షెట్కార్

పెద్దశంకరంపేట, ఆగస్టు 3 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన రైతు, యూత్ డిక్లరేషన్‌లను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ షెట్కార్ అన్నారు. గురువారం పెద్దశంకరంపేటలో రైతు, యువత డిక్లరేషన్‌ల కరపత్రాలను ఆవిష్కరించారు. వరంగల్‌లో రాహుల్ గాంధీ ప్రకటించిన రైతు డిక్లరేషన్, హైదరాబాదులో ప్రియాంక గాంధీ ప్రకటించిన యువత డిక్లరేషన్‌ను ప్రజల్లోకి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తీసుకెళ్లాలని ఆయన సూచించారు. వరంగ పట్టణ కాంగ్రెస్ పార్టీ కాగా బద్దారం గ్రామానికి చెందిన కృష్ణ మృతి చెందడంతో అతని కుమారుడు చదువుకు సంబంధించిన ఫీజు భరిస్తానని రాకేష్‌షెట్కార్ హామీ ఇచ్చారు. ఈ మేరకు రెండు సంవత్సరాల ఫీజులకు సంబంధించిన చెక్కులను విద్యార్థి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయిని మధుసూదన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి జనార్ధన్, మూసాపేట సర్పంచి అంజిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గంగారెడ్డి, నాయకులు జైపాల్‌గౌడ్, సంతోష్ పటేల్, శివకుమార్ పాల్గొన్నారు.

పెద్దమ్మగడ్డ తండా రోడ్డుకు మరమ్మతులు చేస్తున్న దృశ్యం

పెద్దమ్మగడ్డ తండా రోడ్డుకు మరమ్మతులు

వెల్దుర్తి, ఆగస్టు 3 ప్రభాతవార్త: మండల పరిధిలోని మహమ్మద్‌నగర్ గ్రామ పంచాయితీ పరిధిలో గల పెద్దమ్మగడ్డ తండాలో అక్షర అనే చిన్నారి అనారోగ్యంతో బాధ పడుతూ సరైన రోడ్డు సౌకర్యం లేకపోవడంతో చికిత్స అందక మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న టీపీసీసీ ఉపాధ్యక్షులు, మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి గాలి అనిల్ కుమార్ అట్టి రోడ్డును సొంత నిధులతో మరమ్మతులు చేయిస్తున్నారు. రోడ్డు మరమ్మతులు చేయించడం పట్ల మండల కాంగ్రెస్ పార్టీ తరపున మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ధర్మారం శ్రీనివాస్, మహేందర్‌గౌడ్, ఉప సర్పంచి సురేష్, గోప్యా నాయక్, రమేష్‌గౌడ్, కాళిదాస్, కుమార్, ధనుంజయ్ పాల్గొన్నారు.

ఎఫ్ఎల్ఎన్ శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించిన ఎంఇవో

కొల్చారం, ఆగస్టు 3 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక, ప్రాథమికోన్నత స్థాయి ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న ఎఫ్ఎల్ఎన్ శిక్షణ కార్యక్రమంలో తెలుగు విషయంపై రెండువ రోజు శిక్షణాంశాలను పరిశీలించడానికి మండల విద్యధికారి నీలకంఠం గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ విద్యార్థులందరూ తనగతి వారిగా కనీస అభ్యసన స్థాయిలను సాధిస్తూ సంవత్సరాంతానికి నిర్దేశించినబడిన అభ్యసనఫలితాలను సాధించేటట్లుగా ఉపాధ్యాయులు కృషి చేయాలని, అందుకు గాను శిక్షణలోని అంశాలు, బోధనాభ్యసన వ్యూహాలను, పద్ధతులను అమలుపరచాలని, ఈ సంవత్సరం బోధనా ప్రణాళికలు, వర్క్‌బుక్స్‌ను ప్రభుత్వమే సరఫరా చేసినందున వాటిని నియమబద్ధంగా అమలు పరుస్తూ పాఠ్యాంశ బోధనను, అభ్యసన ప్రక్రియలను సమర్థవంతంగా నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఉపాధ్యాయులు సమూహాల వారిగా ప్రదర్శించిన శిక్షణాంశాలను పరిశీలించి నిర్మాణాత్మక సలహాలు, సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి నర్సింలు, అంసాన్‌పల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఆర్పీలు, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

పోరాటాలతోనే హక్కుల సాధన

-టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు సంగయ్య

మాట్లాడుతున్న టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు సంగయ్య

మెదక్ మున్సిపాలిటీ, ఆగస్టు3 ప్రభాతవార్త: పోరాటాలతోనే హక్కులు సాధించుకోవచ్చని టీపీటీఎఫన జిల్లా అధ్యక్షులు సంగయ్య అన్నారు. గురువారం మెదక్ పట్టణంలోని టీపీటీఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాధారణ భవిష్యత్ నిధిపై ఉనన ఆర్థిక ఆంక్షలు తొలగించాలన్నారు. మంజూరు చేయబడి పెండింగ్ లోన్‌లు, పార్ట్ ఫైనల్స్, ఫైనల్ పేమెంట్స్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 2006 నుండి 2022 వరకు జెడ్పీ జీపీఎఫ్‌కు ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.2741.82 కోట్ల వడ్డీ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 2006 నుండి 2013 వరకు ర్యోగ, ఉపాధ్యాయులకు జెడ్పీ వారు చెల్లించిన భూష్టర్ స్కీం బకాయిలు ప్రభుత్వం విడుదల చేయాలన్నారు. 2013 నుంచి నేటి వరకు మరణించిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించవలసిన భూష్టర్ స్కీం నిధులు ప్రభుత్వం విడుదల చేయాలన్నారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ నెల 5న జెడ్పీ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పెద్దఎతునతన ఉపాధ్యాయులు తరలి వచ్చి జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్‌రాంరెడ్డి, మాజీ రాష్ట్ర అధ్యక్షులు కొండల్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు కొంగోటి యాదగిరి, జిల్లా నాయకులు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

రైతుల పాలిట దేవుడు కెసిఆర్

రామాయంపేట, ఆగస్టు 3, ప్రభాతవార్త: రైతుల పాలిట సిఎం కెసిఆర్ దేవుడని, రామాయంపేట మున్సిపల్ చైర్మన్ పల్లె జితెందర్‌గౌడ్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గజవాడ నాగరాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ సరాప్ యాదగిరి అన్నారు. రైతులకు రుణమాఫీ ప్రకటించిన సందర్భంగా రామాయంపేట మెదక్ రోడ్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం వద్ద రైతులతో కలిసి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడంతో పాటు రైతుబంధు, బీమా, ఉచిత విద్యుత్తు, రుణమాఫీ ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టి విజయలక్ష్మియాదగిరి, పీఏసీఎస్ చైర్మన్ బాదే చంద్రం, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ సరాఫ్ యాదగిరి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గజవాడ నాగరాజు, కౌన్సిలర్లు దేమే యాదగిరి, సుందర్‌సింగ్, మహంకాళీ దేవస్థానం పాలకమండలి సభ్యులు మార్కు దత్తుసాగర్, బసాలపల్లి రాజుయాదవ్, చింతల రాములుపటేల్, కొత్త శ్రీనివాస్‌గుప్తా, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు కనీస అభ్యాసన సామర్థ్యాలను నేర్పించాలి

మెదక్ జిల్లా విద్యాధికారి రాధాకిషన్

పెద్దశంకరంపేట, ఆగస్టు 3 ప్రభాతవార్త: ప్రాథమిక పాఠశాల విద్యార్థులు కనీస అభ్యసన సామర్థ్యాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాధికారి రాధాకిషననఅన్నారు. మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న రెండవ విడత తొలి మెట్టు శిక్షణ తరగతులను జిల్లా విద్యా ధికారి రాధాకిషన్ గురువారం పరిశీలించిన అనం తరం ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. జిల్లా విద్యాధికారి రాధాకిషన్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు బరువు తగ్గించి బాధ్యతలు పెంచేలా

మాట్లాడుతున్న జిల్లా విద్యాధికారి రాధాకిషన్

సబ్జెక్ట్‌ల వారిగా హ్యాండ్ బుక్‌లు ప్రభుత్వం ఇచ్చిందన్నారు. విద్యార్థులతో కృత్యాలు చేయించడానికి వర్క్‌బుక్స్ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రాథమిక దశ పూర్తయ్యేసరికి విద్యార్థులు ఆయా సబ్జెక్టుల్లో నిర్దేశించిన సామర్థ్యాలు, అభ్యసన ఫలితాలు సాధించిన రోజే గుణాత్మక విద్యను అందించినట్లు అవుతుందని పేర్కొన్నారు. పీరియర్ ప్లాన్, వర్క్ షీట్ల ద్వారా విద్యార్థుల్లో పఠనాసక్తిని కలిగించి అభ్యసన సామర్థ్యాలను పెంచి నాణ్యమైన విద్యను అందించడమే తొలిమెట్టు ముఖ్య ఉద్దేశం అన్నారు. ఉపాధ్యాయులు ఈ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండలవిద్యాధికారి బుచ్చానాయక్, నోడల్ అధికారి విజయ్ కుమార్, ప్రధానోపాధ్యాయులు విఠల్, సుజాత, పాల్గొన్నారు.

మొక్కలు వంచుతున్న ఎంపిపి మానససుభాష్

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి : ఎంపిపి

హుస్నాబాద్ రూరల్, ఆగస్టు 3, ప్రభాతవార్త : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఎంపిపి లకావత్ మానససుభాష్ పిలుపునిచ్చారు. గురువారం వంగరామయ్యపల్లి గ్రామంలో ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు తీసుకున్న మొక్కలను నాటడంతో పాటు సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలన్నారు. అనంతరం నర్సరీని సందర్శించి మొక్కలను పరిశీలించి గ్రామంలో నిర్మాణ దిశలో ఉన్న గ్రామ పంచాయతీ పనులను పరిశీ లించారు. సర్పంచ్ వంగ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ

మండలంలోని మీర్జాపూర్ బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు గురువారం రోజున ఎంపిపి లకావత్ మానససుభాష్, గ్రామ సర్పంచ్ తరాల లతమహేందర్‌లు నులిపురుగుల మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఈ మాత్రలను తప్పకుండా వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వంగరామయ్యల్లి సర్పంచ్ వంగ విజయలక్ష్మి, డిప్యూటీ డిఎంహెచ్‌వో కస్తూరి సౌమ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి మొక్కలు పంపిణీ

మొక్కలు పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ బత్తుల స్వామి

దుబ్బాక, ఆగస్టు 3, ప్రభాతవార్త: దుబ్

సంఘం నాయకులను సన్మానిస్తున్న ముదిరాజ్‌లు

ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడిగా ఉల్లంపల్లి కర్ణాకర్

చేర్యాల, ఆగస్టు 3, ప్రభాతవార్త : ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బండ ప్రకాష్ ఆదేశాలమేరకు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గీస బిక్షపతి ఆధ్వర్యంలో సంఘం మండల అధ్యక్షుడిగా ఉల్లంపల్లి కర్ణాకర్, సిద్దిపేట జిల్లా కార్యదర్శిగా యాట యాదగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా చొప్పరి సాగర్‌లను నియమించారు. గురువారం పట్టణంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిక్షపతి వారికి నియామక పత్రాలను అందించారు. కార్యక్రమంలో వీరన్నపేట గ్రామ సర్పంచ్ కొండపాక బిక్షపతి, చేర్యాల మత్స్య శాఖ అధ్యక్షుడు యాట నాగయ్య, చింతల పరశురాములు, బీమా రాజు, అరిగే కనకయ్య, పండుగ నర్సింహులు, పుల్లన్నగారి రాజు, యాట బిక్షపతి, పండుగ రమేష్, బీమా సత్యనారాయణ,జీడలా చంద్రం, సాంబానీ కనకయ్య పాల్గొన్నారు.

అచ్చన్నపల్లిలో ఇంటింటికి కాంగ్రెస్

ఇంటింటికి కాంగ్రెస్‌లో భాగంగా అచ్చన్నపల్లిలో పార్టీ శ్రేణులు

టేక్మాల్, ఆగస్టు 3,ప్రభాతవార్త: మండలపరిధిలోని అచ్చన్నపల్లి గ్రామంలో గురువారం ఇంటింటికి కార్యక్రమంలో మాజీ డిప్యూటీ సిఎం దామోదర్ రాజనర్సింహ కూతురు త్రిష పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ యోగక్షేమాలను తెలుసుకుంటూ కార్యకర్తలకు నేనున్నానంటూ భరోసా కల్పించారు. వచ్చేఎన్నికల్లోనప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. మండల పరిధిలోని నీలబోయినవాగుతండా కాంగ్రెస్ కార్యకర్తలు తిరిగి సొంత గూటికి చేరారు. పార్టీలో చేరేందుకు వెళ్లలేదని నూతనంగా గ్రామ పంచాయతీని చేయాలని కోరగా అక్కడ వెళ్లిన తమకు బలవంతంగా పార్టీ కండువాలు కప్పారన్నారు.తిరిగి త్రిష సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రమేష్, మండల కో అప్షన్ సభ్యులు మజర్, మండల యువజన సంఘాల సంగమేశ్వర్, నాయకులు మాల్లారెడ్డి, సత్యనారాయణ, మహేష్‌రెడ్డి, మన్‌కిషన్, రాజాగౌడ్, సాగర్, కిశోర్‌లున్నారు.

కాంగ్రెస్ పార్టీ పోరాటాల ఫలితమే రైతు రుణమాఫీ

రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

సిద్దిపేట రూరల్, ఆగస్టు 3, ప్రభాతవార్త : రైతు రుణమాఫీ చేయాలంటూ కాంగ్రెస్ పార్టీ చేసిన పోరాటాల వల్లే సిఎం కెసిఆర్ దిగివచ్చి రుణమాఫీ చేశారని టిపిసిసి సభ్యుడు దరిపల్లి చంద్రం, కిసాన్ సెల్ కో-ఆర్డినేటర్ నాయిని నర్సింహారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో గురువారం రేవంత్‌రెడ్డి చేసిన పోరాటాల వల్లే ప్రభుత్వం దిగివచ్చి రైతు రుణమాఫీ చేసిందని హర్షం వ్యక్తం చేస్తూ ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎం.డి.ఇమామ్ (అత్తు) ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియంతలా వ్యవహరిస్తున్న సిఎం కెసిఆర్‌కు గుణపాఠం చెప్పేలా రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహించడం జరిగిందన్నారు. రైతుల శ్రేయస్సు కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు లక్ష్మి, రామచంద్రం, గణేష్,బిక్షపతి, సాయి, రాకేష్, నవాజ్, సరసవ్వ, రజిని, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో పేదల పరిస్థితి దయనీయం

మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రవీణ్‌రెడ్డి

ప్రజలతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్‌రెడ్డి

కొహేడ, ఆగస్టు 3, ప్రభాతవార్త: రాష్ట్రంలో పేదల పరిస్థితి దయనీయంగా మారిందని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రవీణ్‌రెడ్డి అన్నారు. గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా గురువారం ప్రవీణ్ రెడ్డి మైసంపల్లి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌రెడ్డి పేదలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అయన మాట్లాడుతూ డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం పేరిట పేదల ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చిన సిఎం కెసిఆర్ అధికారంలోకి రాగానే మొండి చెయి చేపుతున్నారని మండిపడ్డారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్‌కుమార్ దత్తత గ్రామమైన మైసంపల్లిలో పేదలు ఉండడానికి కనీసం గూడులేని పేదలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పేదలు ఇండ్లు నిర్మించుకోవడానికి రూ.5 లక్షలు కేటాయిస్తుందన్నారు. పేదలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బస్వరాజు శంకర్, మంద ధర్మయ్య, చింతకింది శంకర్, వెంకటస్వామి, సుదర్శన్, కిషన్, రాజిరెడ్డి, రవీందర్, అమరేందర్‌రెడ్డి, కనకయ్య, మధుసూదన్, మల్లయ్య, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో ఈవిఎంలపై అవగాహన

బెజ్జంకి, ఆగస్టు 3, ప్రభాతవార్త: మండల కే ంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద గురువారం ఎన్నికల ఓటింగ్ యంత్రం(ఈవీఎం)లపై నాయిబ్ తహసీ ల్దార్ పార్థసారథి ప్రజలకు అవగాహన సదస్సును ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో ఓటర్లకు నమూనా ఓటింగ్ యంత్రం(ఈవీఎం)పై కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వివి ప్యాట్‌లు పనిచేసే విధానంపై అవగాహన కల్పించారు. స్వయంగా ఓటువేసి అనుమానాలను నివృత్తి చేసుకునేందుకు డెమో ఈవీఎంలు ఏర్పాటు చేశామని అవకాశాన్ని ప్రజలు, ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలపాకపరు. కార్యక్రమంలో ఎస్ఐ నరేందర్‌రెడ్డి, నాయకులు, రెవెన్యూ, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంలపై అవగాహన కలిస్తున్న అధికారులు

మర్కుక్ రైతువేదికలో కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

దుబ్బాకలో కేసిఆర్ చిత్రపాటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

చేర్యాలలో కెసిఆర్ చిత్రపటానికి పూలభిషేకం చేస్తున్న దృశ్యం



వర్గల్‌లో మాట్లాడుతున్న వేలూరి వెంకట్‌రెడ్డి

సిఎం కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

చేర్యాల, ఆగస్టు 3, ప్రభాతవార్త : సిఎం కెసిఆర్ రైతుల పక్షపాతి అని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. గురువారం తెలంగాణ తల్లి విగ్రహంవద్ద బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు సిఎం కెసిఆర్ చిత్రపటంపై పూల వర్షం కురిపించారు. అనంతరం ఎంపిపి ఉల్లంపల్లి కర్ణాకర్ మాట్లాడుతూ ఈనెల 3వ తేది నుండే రైతులకు రుణమాఫి చేయడంపట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు అనంతుల మల్లేశం, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుంకరి మల్లేశంగౌడ్, వైస్‌చైర్మన్ పూర్మవెంకట్‌రెడ్డి, వైస్ ఎంపిపి నవీన్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్య క్షుడు పెడుతల ఎల్లారెడ్డి, సిద్దిపేట రైతు కో-ఆర్డినేటర్ సభ్యులు శ్రీధర్‌రెడ్డి, ఎంపిటీసిల ఫోరం అధ్యక్షుడు గూడూరు బాల రాజు, నాలుగు మండలాల యూత్ అధ్యక్షుడు శివగారి అంజయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాటికొండ సదానందం, కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్లు బుచ్చిరెడ్డి, పచ్చి మడ్ల సిద్ది రాములు, వీరన్నపేట గ్రామ సర్పంచ్ కొండపాక బిక్షపతి, వీరన్నపేట గ్రామ అధ్యక్షుడు అరిగే కనకయ్య, ఆకునూరు గ్రామ అధ్యక్షుడు పాలబాలరాజు, నాయకులు చింతల పర్శరాములు యాట బిక్షపతి, తాండ్ర సాగర్ పాల్గొన్నారు.

టేక్మాల్‌లో...

టేక్మాల్, ఆగస్టు 3, ప్రభాతవార్త: రాష్ట్రం ప్రభుత్వం రైతులకు ఇచ్చిన రుణమాఫి పక్రియ పునర్ ప్రారంభించిన సందర్భంగా గురువారం టేక్మాల్‌గ్రామంలో సిఎం కేసిఆర్ చిత్రపటానికి బిఆర్ఎస్ శ్రేణులు క్షీరాభిషేకం చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతును రాజు చేయాలనే తపనతోనే ముందుకు సాగుతుందన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి రుణమాఫి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అధ్యక్షులు స్వప్న, సర్పంచ్ సుప్రజభాస్కర్, మండల ప్రధాన కార్యదర్శి అవినాష్, నాయకులు బేగరి మొగులయ్య, సిద్ధయ్య, సలీం, సాలోద్దిన్, శేఖర్‌రెడ్డి, బొడ్మట్‌పల్లిలో జోగిపేట మార్కెట్ కమిటీ డెరెక్టర్ శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షులు ఈశ్వరప్ప, నాయకులు సాయి ప్రసాద్, గంగయ్య, భూషణం, శ్రీమాన్, విఠల్, శ్రీనివాస్, సంతోష్‌గౌడ్, భూపాల్, ఎల్లయ్యలతో పాటు తదితరులున్నారు.

ములుగులో...

ములుగు, ఆగస్టు 3 (ప్రభాతవార్త): రైతుల సంక్షేమమే సిఎం కెసిఆర్ లక్ష్యమని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జహంగీర్ పేర్కొన్నారు. గురువారం ములుగులోని రైతు వేదిక వద్ద సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా జహంగీర్, ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, ఎంపిపి లావణ్య, జెడ్ పిటిసి జయమ్మ మాట్లాడుతూ రుణమాఫీ చేసి రైతులను ఆదుకున్న ఘనత బిఆర్ఎస్ పార్టీకి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఉపాధ్యక్షుడు దేవేందర్‌రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కుక్కల నరేష్‌గౌడ్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు లింగారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు అర్జున్‌గౌడ్, అంజన్‌గౌడ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గణేష్‌గుప్తతో పాటు వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు పాల్గొన్నారు.

మర్కెక్‌లో...

మర్కుక్, ఆగస్టు 3 (ప్రభాతవార్త): రైతు బాంధవుడు సిఎం కెసిఆర్ అని రైతుబంధు మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. గురువారం మర్కుక్ రైతు వేదికలో సిఎం కెసిఆర్ చిత్రపటానికి సర్పంచ్ భాస్కర్, రైతు నాయకులు, పార్టీ నాయకుల ఆధ్వర్యంలో క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం హయాంలోనే రైతుల అభివృద్ధి జరిగిందన్నారు. కార్యక్రమంలో వంటిమామిడి ఏఎంసి డైరెక్టర్ ప్రవీణ్‌చారి, ఆత్మ కమిటీ డైరెక్టర్ సంతోష్‌రెడ్డి, ఉపసర్పంచ్ జగదీష్‌సింగ్, కొండల్‌రెడ్డి, మల్లేష్, ఏఓ నాగేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు తుమ్మ కృష్ణ, బిక్షపతి, స్వామి, లక్ష్మారెడ్డి, కిషోర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ఏఈఓ రజిని కాంత్, రైతులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

దుబ్బాకలో...

దుబ్బాక, ఆగస్టు 3, ప్రభాతవార్త: రైతుల సంక్షేమం కోసం నిరంతరం పని చేసి రైతు బాంధవుడుగా సిఎం కేసిఆర్ నిలిచారని దుబ్బాక మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనితభూంరెడ్డి, ఎంపిపి కొత్త పుష్పలతకిషన్‌రెడ్డి అన్నారు. సిఎం కేసిఆర్ రైతులకు రుణమాఫీ చేస్తున్నట్లు ప్రకటించడంతో గురువారం బస్‌స్టాండ్ వద్ద వనితభూంరెడ్డి, కొత్త పుష్పలతకిషన్‌రెడ్డి, అలాగే పిఏసిఎస్ కార్యాలయంలో పిఏసిఎస్ చైర్మన్ శేర్ల కైలాసం, అక్బర్ పేటభూంపల్లి మండల పరిధిలో పోతారెడ్డిపేట గ్రామంలో దుబ్బాక మార్కెట్ కమిటీ చైర్మన్ చింతల జ్యోతికృష్ణల ఆధ్వర్యంలో సిఎం కేసిఆర్, మంత్రి హరీష్ రావు, ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి చిత్రపటాలకు రైతులతో కలసి పాలాభిషేకం చేశారు. రైతులు పటాకులు కాల్చి, ఒకరికొకరు మిఠాయి తినిపించుకుని సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో జిల్లా బిఆర్ఎస్ ఉపాధ్యాక్షుడు ఎల్లారెడ్డి, పిఎసిఎస్‌సిఎస్ చైర్మన్ శేర్ల కైలాసం, కౌన్సిలర్లు ఇల్లెందుల శ్రీనివాస్, ఆస యాదగిరి, మూర్తి సంధ్య శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఆస స్వామి, బిఆర్ఎస్ అధ్యక్షుడు బానాల శ్రీనివాస్, ఎంపిటిసి మంద చంద్రసాగర్, నాయకులు పల్లె రామస్వామి, బట్టి ఎల్లం, అధికం బాలకిషన్‌గౌడ్, అబ్బుల రాజలింగంగౌడ్, ఎంగారి రాజిరెడ్డి, రొట్టె రాజమౌళి, దోమాట భూపాల్, గుర్రాల శ్రీనివాస్, కరికే శ్రీనివాస్, రామ గౌడ్, దమ్మగౌని ప్రశాంత్ గౌడ్, బండి మురళి, కాకి కొండల్, పాతురి శ్రీనివాస్, కమ్మరి రవి, యాదగిరి, పండు, రైతులు పాల్గొన్నారు.

టేక్మాల్‌లో కేసిఆర్‌కు క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

ములుగులో కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం...

వర్గల్‌లో...

వర్గల్, ఆగస్టు 3 (ప్రభాతవార్త): అన్నదాతల సంక్షేమమే సిఎం కెసిఆర్ లక్ష్యమని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వేలూరి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం వర్గల్‌లో సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.19వేల కోట్ల రుణ మాఫీ చేస్తుండగా రైతుల బ్యాంకు అకౌంట్లలో జమ కానున్నట్లు పేర్కొన్నారు. రైతులకు రుణమాఫీ ప్రక్రియ రేపటి నుండే ప్రారంభం కానున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ ఇర్రి రామకృష్ణారెడ్డి, పార్టీ మాజీ అధ్యక్షుడు నాగరాజు, నేతలు టేకులపల్లి బాల్‌రెడ్డి, వెంకట్రాంరెడ్డి, వేలూరి రామచంద్రారెడ్డి, రవీందర్‌రెడ్డి, కరుణాకర్, స్వామి, దిలీప్‌గౌడ్, మహేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మర్కుక్‌లో విద్యార్థులకు మాత్రలు వేస్తున్న దృశ్యం

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

మర్కుక్, ఆగస్టు 3 (ప్రభాతవార్త): మండల కేంద్రంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ భాస్కర్ ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు మాత్రలను వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా ఉంటేనే బాగా చదువుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఉదయభాస్కర్‌రెడ్డి, వైద్యాధికారులు డాక్టర్ మెరుగు శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పిల్లలకు నులి పురుగుల మాత్రలు వేయించాలి

-మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న

పిల్లలకు మాత్రలు పంపిణీ చేస్తున్న దృశ్యం

హుస్నాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త : తల్లిదండ్రులు పిల్లలకు నులిపురుగుల మాత్రలు వేయించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో పిల్లలకు నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నులి పురుగుల వల్ల పిల్లల ఎదుగుదల, ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందన్నారు. పిల్లల ఎదుగుదలపై ప్రభావం చూపకుండా ఉండేందుకు ప్రభుత్వం అల్బెండలజోల్ మాత్రలు ఉచితంగా పంపిణీ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనిత శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్, మాజీ ఎంపిపి ఆకుల వెంకట్, డిప్యూటీ డిఎంహెచ్‌వో కస్తూరి సౌమ్య, ఎంఈవో దేశిరెడ్డి, హెల్త్ సూపర్ వైజర్ ఉల్లంగుల కనుకయ్య, ఏఎన్ఎమ్ చింతకింది రేణుక, ప్రధానోపాధ్యాయులు బండారి మనీల, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

2, 20వ వార్డులలో...

పట్టణంలోని రెండవ వార్డు, 20వ వార్డులలోగల అంగన్‌వాడీ కేంద్రాలలో గురువారం కౌన్సిలర్లు బోజు రమాదేవిరవిందర్, వాల సుప్రజనవీన్‌రావు పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ కొండమ్మ,ఏఎన్ఎమ్ శ్రీలత,అంగన్‌వాడి టీచర్లు జాల సరిత,అనితతో పాటు తదితరులు పాల్గొన్నారు.

చేతుల పరిశుభ్రతతోనే నులిపురుగుల నివారణ సాధ్యం

పిల్లలకు నులిపురుగుల మందులు వేస్తున్న దృశ్యం

దుబ్బాక, ఆగస్టు 3, ప్రభాతవార్త: చేతులను పరిశుభ్రతతోనే నులిపురుగుల నివారణ సాధ్యమని, నులిపురుగుల నివారణకు చిన్నారులు ఆల్బెండజోల్ మాత్రలు తీసుకుని ఆరోగ్యాంగ ఉండాలని దుబ్బాక ఎంపిపి కొత్త పుష్పలత కిషన్‌రెడ్డి, దుబ్బాక మున్సిపల్ ఛైర్ పర్సన్ గన్నె వనితభూంరెడ్డి అన్నారు. తెలంగాణ వైద్య ఆరోగ్యా శాఖ ఆదేశాలమేరకు దుబ్బాక పట్టణ పరిధిలో కస్తూర్బా గాంధీ పాఠశాలతో పాటుగా, మండల పరిధిలో హబ్సీపుర్‌లో జ్యోతిరావు పూలే, రామక్కపేటలో సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలను వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నులిపురుగుల వలన రక్తహీనత, పోషకాహార లోపంతో పిల్లల ఎదుగుదల మందగిస్తుందన్నారు. ప్రతి విద్యార్థి అన్నం తినే మందు చెతులను పరిశుభ్రంగా కడుక్కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ చింతల జ్యోతికృష్ణ, వైస్ ఎంపిపి ఆస్క రవి, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్స్ రాణి, ఉషాకిరణ్, ఎంపిటిసి సంగెపు శోభస్వామి, గ్రామ సర్పంచ్ చింతల పద్మప్రభాకర్, నాయకులు, అధికారులు, వైద్యులు పాల్గొన్నారు.

కనకయ్యకు నియామకపత్రం అందజేస్తున్న డిప్యూటీ స్పీకర్ బండ ప్రకాష్

ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా కనకయ్య

మర్కుక్, ఆగస్టు 3 (ప్రభాతవార్త): మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన సేవారత్న అవార్డు గ్రహీత మేకల కనకయ్యముదిరాజ్‌ను సిద్దిపేట జిల్లా ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికొని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు, డిప్యూటీ స్పీకర్ బండ ప్రకాష్‌ముదిరాజ్ నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజులు ఆర్థికంగా, రాజకీయంగా రాణించేలా కృషి చేయాలని సూచించారు. భవిష్యత్తులో ముదిరాజులందరూ సంఘటితమై హక్కుల సాధనకై ముందుకు సాగాలన్నారు. మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన మేకల కనకయ్యకు ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షునిగా బాధ్యతలు అప్పగించామన్నారు. అనంతరం కనకయ్య మాట్లాడుతూ ఇచ్చిన పదవిని సద్వినియోగం చేస్తూ ముదిరాజుల ఆర్థిక అభివృద్ధి కోసం నావంతు కృషి చేస్తానని, అలాగే నాపై నమ్మకంతో పదవి ఇచ్చిన బండ ప్రకాష్‌తో పాటు ముదిరాజ్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

నులిపురుగుల నివారణ దినోత్సవం విజయవంతం : ఎంపిపి

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ హరిత, ఎంపిపి, జెడ్‌పిటిసి

వర్గల్, ఆగస్టు 3 (ప్రభాతవార్త): చిన్నారులు, విద్యార్థుల ఆరోగ్యం లక్ష్యంగా నులిపురుగుల నివారణ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు ఎంపిపి అధ్యక్షులు జాలిగామ లతారమేష్‌గౌడ్, జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్ పేర్కొన్నారు. గురువారం మాదారం పాఠశాలలో నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నపిల్లలు, విద్యార్థుల్లో రక్తహీనత, పౌష్టికాహార లోపం, బలహీనత, ఆకలి మందగించడం, బరువు తగ్గడం, కడుపునొప్పి, వాంతులు, అతిసారం వంటి లక్షణాల నివారణకు ఆల్బెండజోల్ మాత్రల వినియోగం శ్రేయస్కరమని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు, అంగన్‌వాడీ కేంద్రాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం నిర్వహిస్తుండగా 19 సంవత్సరాల వయస్సు వరకు ఈ మాత్రలు వేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మేరీ స్వర్ణకుమారి, వైద్యాధికారి డాక్టర్ హరిత, మండల కో-ఆప్షన్ సభ్యుడు ఫారూఖ్, సర్పంచ్ రామచంద్రయ్య, బిసిసెల్ అధ్యక్షుడు మురళీగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గొల్లకురుమల జీవితాల్లో వెలుగులు నింపిన సిఎం కెసిఆర్

-జెడ్‌పిటిసి మామిండ్ల బాలమల్లుయాదవ్

వర్గల్, ఆగస్టు 3 (ప్రభాతవార్త): గొల్లకురుమల జీవితాల్లో సిఎం కెసిఆర్ వెలుగులు నింపినట్లు వర్గల్ మండల జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని మాదారంలో రెండవ విడత గొర్రెల పంపిణీకి శ్రీకారం చుట్టిన సందర్భంగా ఆయన మాట్లాడారు. మొదటి విడతలో రూ.లక్షా 20వేల యూనిట్ ఉండగా రెండో విడతలో రూ.లక్షా 75వేలకు పెంచినట్లు స్పష్టం చేశారు. సిఎం కెసిఆర్ సంపద సృష్టి లక్ష్యంగా చర్యలు తీసుకోగా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతున్నట్లు తెలిపారు. రెండో విడతలో రూ.6వేల కోట్ల వ్యయంతో 3.70 లక్షల మంది గొల్లకురుమలకు ప్రయోజనం జరుగుతున్నట్లు తెలిపారు. ఈ పథకంతో రూ.8 వేల కోట్ల సంపద సృష్టించగా గొల్లకురుమల వలసలు నిలిచిపోయినట్లు స్పష్టం చేశారు. సిఎం కెసిఆర్ వినూత్న ఆలోచనల ఫలితంగానే గొల్లకురుమలు ఆర్థిక అభివృద్ధి చెందుతున్నట్లు పేర్కొన్నారు. కులవృత్తిని నమ్ముకుంటూ జీవనం సాగిస్తున్న గొల్లకురుమలకు ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లతా రమేష్‌గౌడ్, గ్రామ సర్పంచ్ ముత్తి రామచంద్రయ్య, కో-ఆప్షన్ సభ్యుడు ఫారూఖ్, బిసిసెల్ అధ్యక్షుడు మురళీగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గొల్లకురుమలకు గొర్రెలను పంపిణీ చేస్తున్న జెడ్‌పిటిసి బాలమల్లు యాదవ్

తండాలోనే పంచాయతీ కార్యాలయం నిర్మించాలి

-కలెక్టర్‌కు విన్నవించిన మైసమ్మవాగుతండా ఉప సర్పంచ్

అక్కన్నపేట, ఆగస్టు 3, ప్రభాతవార్త : మండలంలోని మైసమ్మవాగు తండాలో గ్రామ పంచాయతీ కార్యాలయ నిర్మాణానికి ప్రభుత్వం గుర్తించిన స్థలంలో కాకుండా సర్పంచ్ వ్యక్తిగత ప్రయోజనాల కోసం తండాకు కిలోమీటరు దూరంలో నిర్మించాలని చూస్తున్నారని ప్రజలు మండిపడ్డారు. పంచాయతీ కార్యాలయాన్ని ప్రభుత్వం గుర్తించిన స్తలంలోనే నిర్మించాలని డిమాండ్ చేస్తూ గురువారం ఉప సర్పంచ్ అజిమేర రాములునాయక్ ఆధ్వర్యంలో గ్రామస్థులు కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం 2018లో తమ తండాను గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేసిందని ఇటీవల గ్రామ పంచాయతీ కార్యాలయం నిర్మించేందుకు రూ. 20 లక్షలు మంజూరు చేసిందన్నారు. పంచాయతీ కార్యాలయాన్ని 70 శాతం ప్రజలు ఉన్న తండాలో నిర్మించకుండా సర్పంచ్ సందెబోయిన లావణ్యకుమారస్వామి మండల ప్రజాపరిషత్ అధికారి, తహసీల్దార్‌తో కుమ్మకై తండాలో తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం ప్రభుత్వం కేటాయించిన స్థలంలో కాకుండా వేరే స్థలంలో తండాకు కిలోమీటర్

మాజీ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతున్న ఎంకేపల్లి గ్రామస్థులు

ఎంకేపల్లిలో ఈద్గా అభివృద్ధికి రూ.5 లక్షలు

సదాశివపేట, ఆగస్టు 3, ప్రభాతవార్త: మండలంలోని ఎంకేపల్లి గ్రామంలోని ఈద్గా అభివృద్ధికి 5 లక్షల రూపాయలను మంజూరు చేయించిన సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, హ్యాండ్లూమ్ కార్పోరేషన్ చైర్మన్ చింత ప్రభాకర్‌కు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాములు ముదిరాజ్, మైనార్టీ నాయకులు చింత ప్రభాకర్‌కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నగారి గారి శేఖర్, ఆహ్మద్, ఖదీర్, అబ్దుల్ మైనుద్దీన్, యాదుళ్ల, ముత్తార్, షబ్బీర్ అలీ, అబ్దుల్ ఖాదర్, ఈశ్వరయ్య, జనార్ధన్, సురేష్, శ్రీనివాస్, ప్రభు, రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు ఢిల్లీ వసంత్ ఆర్థిక సహాయం

ఝరాసంగం, ఆగస్టు 3, ప్రభాతవార్త: విద్యుత్ షాక్‌తో మృతి చెందిన మండలంలోని బిడికన్నె గ్రామానికి చెందిన దంపతులు మరియమ్మ, దేవదాస్ కుటుంబాన్ని బిఆర్ఎస్ నాయకులు ఢిల్లీ వసంత్ గురువారం ఆర్థిక సహాయం అందచేశారు. దంపతులు విద్యుత్ షాక్‌తో తిరిగిరాని లోకాలకు చేరిపోవడం బాధకరమన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంజీవ్, ఉప సర్పంచ్ జగన్న, నాయకులు చెన్నారెడ్డి, ఢిల్లీ వసంత్ బృంధం సభ్యులు మహిపాల్ యాదవ్ బిల్లిపురం మాధవరెడ్డి, లకుమాల జనార్ధన్, గోవిందరెడ్డి, రాజు స్వామి, శంకరయ్య, పాపన్న, స్టీవెన్, విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల ప్రభుత్వంగా చాటుకున్న బిఆర్ఎస్ సర్కార్

-హద్నూర్ సొసైటీ డైరెక్టర్ యంఆర్ ప్రవీణ్‌కుమార్

న్యాల్‌కల్, ఆగస్టు 3, ప్రభాతవార్త: కరోనాతో కష్టాలు ఎదురైనా, కేంద్ర ప్రభుత్వం సహకారం అందించకున్నా రైతులకు ఇచ్చిన మాటను తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ నిలుపుకున్నారని మండలంలోని హద్నూర్ సొసైటీ డైరెక్టర్, హద్నూర్ బిఆర్ఎస్ కమిటి అధ్యక్షులు యంఆర్ ప్రవీణ్‌కుమార్ హర్షం వ్యక్తం చేశారు. గురువారం స్థానిక విలేఖరులతో యంఆర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా రైతులకు చేసిన హామీ మేరకు అర్హులైన రైతులందరి పంట రుణాలను (1 లక్ష వరకు) మాఫీ చేసేందుకు ఆదేశాలు జారీ చేయడం ప్రభుత్వం రైతుల ప్రభుత్వంగా చాటుకుందని గుర్తు చేశారు. రాష్ట్ర రైతాంగ సంక్షేమం, వ్యవసాయాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని మరో మారు సిఎం కేసిఆర్ చాటి చెప్పారని ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని రైతులందరి పంట రుణాలను మాఫీ చేసేందుకు అవసరమైన 19 కోట్ల రూపాయలను మంజూరు చేసేందుకు సిఎం కేసిఆర్ బాధ్యులకు ఆదేశాలు జారీ చేశారన్నారు. రుణ మాఫీకి అర్హత ఉన్న రైతులు గతంలోనే రుణాలను రెన్యూవల్ చేసుకున్నా మాఫీకి అర్హత పొందుతారని పేర్కొన్నారు.

తొలిమెట్టుపై ఉపాధ్యాయులకు శిక్షణ

ఝరాసంగం, ఆగస్టు 3, ప్రభాతవార్త: మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రాథమిక, ప్రాథమిక ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు తొలి మెట్టు కార్యక్రమంపై శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని మండల విద్యాధికారి శ్రీనివాస్ పేర్కొన్నారు. తెలుగు, ఆంగ్లం, గణితంపై రెండేసి రోజులు ఉపాధ్యాయులకు శిక్షణ అందిస్తామన్నారు. ఉపాధ్యాయులకు కేటాయించిన రోజులలో విధిగా శిక్షణ అందుకోవాలన్నారు. ఉపాధ్యాయులకు ఆర్‌పిలు సత్యనారాయణ, నాగమణి, సురేష్‌లు శిక్షణ ఇస్తున్నారన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్‌రెడ్డి, నానుసింగ్, యంఆర్‌సి సిబ్బంది శివకుమార్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అనుమతులులేని నిర్మాణలను నిలిపివేయాలి



నోటీసును గోడకు అతికిస్తున్న పంచాయతీ అధికారులు

హత్నూర ఆగస్టు 3: ప్రభాతవార్త: అనుమతులులేకుండా అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణ పనులను నిలిపివేయాలని నస్తీపూర్ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ గురువారం నోటీసులు ఇచ్చారు. నస్తీపూర్ గ్రామపంచాచతీ పరిధిలోగల లోటస్ కంపెని ఎదురుగా గలస్థలంలోని సర్వేనెంబర్ 39లో నిర్మాణాలు నిలిపివేయాలని నోటీసులను సదరు నిర్మాణం యజమానికి ఇవ్వడానికి పంచాయతీ కార్యదర్శిరాగా, అతను నోటిసు తీసుకోవడానికి నిరాకరించడంతో నిర్మాణం చేపడుతున్న గోడకు నోటీసును అతికించారు. ఇక్కడ నిర్మించిన వ్యాపర సముదాయంకు అనుమతులులేవని, ఇది అక్రమ నిర్మాణంఅని 2017 సంవత్సరంలోనే హెచ్ఎండిఎ అధికారులు ప్రత్యేక బృందాలతో వచ్చి నిర్మాణాలను కొంత బాగం వరకు కూల్చివేశారు. అప్పటి నుండి యదాస్థితి కొనసాగింది. ఇటీవల సదరు యజమాని అసంపూర్తిగా ఉన్న నిర్మాణాం పనులను తిరిగి ప్రారంభించారు. దీనిపై పంచాయతీ అధికారులు అనుమతులు తీసుకొని నిర్మాణం పనులు చేపట్టాలని కోరినప్పటికి సదరు యజమాని నిర్మాణాలను యాదవిధిగా కొనసాగించడంతో పంచాయతీ కార్యాదర్శి శ్రీనివాస్ గురువారం నోటీసులు అందజేయడానికి రావడంతో, నోటీసులు తీసుకోవడానికి యజమాని నిరాకరించడంతో నోటిసును నిర్మాణం గోడకు అదికించారు. ఈవిషయమై పంచాయతీ కార్యాదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ సర్వేనెంబర్ 39ఆ1,ఇ1లలో నిర్మాణాలు అనుమతులులేకుండా జరుగుతున్నయని,అవసరమైన అనుమతులు తీసుకొని పనులు చేపట్టాలని కొరినా,పనులు చేపట్టారని అన్నారు. నిర్మాణం చేపడుతున్న స్థలానికి సంబందించి నాలా కన్వర్షన్‌కూడ లేదని అన్నారు. నోటీసు తీసుకోవడానికి నిరాకరించడంతో గోడకు నోటీసు అతికించామని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు.

రైతు రుణమాఫీలో క్లారిటీ లేదు

గంజభీంకర్ అశోక్

దుబ్బాక, ఆగస్టు 3, ప్రభాతవార్త: ఆగామేఘాలమిద రైతులకు రుణమాఫీ చేసిన తెలంగాణ సర్కార్ ఎంత వరకు రైతులకు రుణమాఫీ చేస్తామని క్లారిటి లేదని అక్బర్‌పేటభూంపల్లి మండల ఉపాధ్యాక్షుడు గంజభీంకర్ ఆశోక్ అన్నాడు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అక్కపల్లి బాలనర్సగౌడ్ సూచనలమేరకు గురువారం అక్బర్‌పేటభూంపల్లి మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో మండల ఉపాధ్యాక్షుడు గంజభీంకర్ ఆశోక్ మాట్లాడుతూ తెలంగాణ సర్కార్ ఓట్ల కోసమే రైతు రుణమాఫీ డ్రామ అడుతుందని ఆరోపించారు. కాంగ్రెస్ దెబ్బకే సిఎం కేసిఆర్ రైతులకు రుణమాఫీ ప్రకటించారని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో ప్రతి రైతుకు రుణమాఫీ చేసిన చరిత్ర ఉందన్నారు. రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కొనపురం బాలు యాదవ్, నియోజకవర్గ సోషల్‌మీడియా కో ఆర్డినేటర్ గాజుల రమేష్, కాంగ్రెస్ నాయకులు కోరంద రవింధర్ రెడ్డి, శేరుపల్లి స్వామి పాల్గొన్నారు.

ఆధునికీకరణ దిశగా అహోబిల దేవాలయ పరిపాలనం

అహోబిల మఠం పరంపరాధీన శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ఆధునీకరణ సాంకేతికత దిశగా అడుగులు వేస్తున్నది. ఏటా లక్షల్లో విచ్చేస్తున్న భక్తులకు మెరుగైన సేవలు అందించడం కోసం ఆలయపరిసరాల శుభ్రత, భక్తుల భద్రత కోసం ఆలయ పరిపాలనలో పారదర్శకత జవాబు దారీతనం పెంపొందించడం కోసం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని పిఠాధిపతి రంగనాథయతీంద్ర మహాదేశికులు వారునిర్ణయించారు.

జహీరాబాద్‌లో సిఎం కేసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

చౌటకూరులో సిఎం కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

పాపన్నపేటలో సిఎం కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

రైతుల రుణాల మాఫీ ఘనత సిఎం కేసిఆర్‌దే

జహీరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త: రైతుల పంట రుణాలను మాఫీ చేయాలంటూ అదేశాలు జారీ చేసిన రైతు పక్షపాతి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చిత్ర పటానికి గురువారం పట్టణంలోని జాతీయ రహదారిపై పాలాభిషేకం చేశారు. పట్టణంలోని ఆర్ఆం డ్‌బి నుంచి నాయకులు రైతులతో కలిసి జాతీయ రహదారిపై సిఎంకు, ప్రభుత్వానికి, మంత్రులకు అనుకూలంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించి కేసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్ స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ రైతుల పంట రుణాల మాఫీ కొరకు 2.718 కోట్ల రూపాయలను ఇప్పటికే అందేచేసిందని, మరో 19వందల కోట్ల రూపాయల మాఫీ కొరకు ఆదేశాలు జారీ చేశారన్నారు. రైతులకు అన్ని రకాలుగా ఆదుకుంటున్న సిఎం కేసిఆర్ చిరిత్రలో మిగిలిపోతారన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, రైతులు, రైతు సంఘాల నాయకులు పెంటారెడ్డి, గుండప్ప, విజయ్‌కుమార్, మంకాల్ సుభాష్, తట్టు నారాయణ యాదవ్, నర్సింలు యాదవ్, బొగ్గుల సంగమేశ్వర్, పాండురంగారెడ్డి, ఢిల్లీ వసంత్, నరోత్తం, ఇజ్రాయిల్ బాబి, మాణెమ్మ, మచ్చెందర్, సంజీవరెడ్డి, తాజుద్దీన్, సయ్యద్ మోహియోద్దిన్, మహ్మద్ పర్వేజ్, శ్రీకాంత్‌రెడ్డి, రాజు, హీరు రాథోడ్, నర్సింహాగౌడ్, మంజుల, రాములు నేత, మోతిరాం, జాంగీర్ తదితరులు పాల్గొన్నారు.

చౌటకూరులో..

చౌటకూరు, ఆగస్టు 3, ప్రభాతవార్త: రాష్ట్రంలోని అర్హులైన రైతులందరికి పంట రుణ మాఫీ ప్రక్రీయను ప్రారంభించాలని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆదేశాలు జారీ చేయడం పట్ల బిఆర్ఎస్ నాయకులు మండల కేంద్రమైన చౌటకూరులో సిఎం కేసిఆర్ చిత్ర పటానికి గురువారం పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు చౌకంపల్లి శివకుమార్, గ్రామ కమిటి అధ్యక్షులు ప్రభు లింగం, గౌడ్, ఉమ్మడి మండల కో-ఆప్షన్ సభ్యులు అలిం, ఎస్ఎంసి చైర్మన్ కలాలి సత్య గౌడ్, నాయకులు జాఫర్, రియాజ్, కాజిమ్, మురళిగౌడ్, రాధాగౌడ్, నారాయణగౌడ్, ప్రశాంత్, మల్లయ్య, శంకర్‌గౌడ్, అశోక్, డాకు రాములు, సార రాములు, గంగారాం, భాస్కర్, సోషల్ మీడియా మండల కన్వీనర్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

పాపన్నపేటలో..

పాపన్నపేట, ఆగస్టు 3, ప్రభాతవార్త: రైతులకు లక్ష రూపాయల పంట రుణాల మాఫీని ప్రకటిస్తూ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆదేశాలు జారీ చేయడం పట్ల గురువారం మండల కేంద్రమైన పాపన్నపేటలో సుభాస్ చంద్రబోస్ విగ్రహం వద్ద బిఆర్ఎస్ నాయకులు ఆనందం వ్యక్తం చేస్తూ కేసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఆయా గ్రామాలకు చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున చేరుకుని సిఎంకు పాలాభిషేకం చేసి కేసిఆర్‌కు అనేకూలంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ వెంకట్రామిరెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు గౌస్, సొసైటీ చైర్మన్ మల్లేశం, మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు బెజుగం శంకర్, గ్రామ ఉప సర్పంచ్ బాలరాజు, మిన్పూర్ ఎంఎంటిసి సభ్యులు కుబేరుడు, నాయకులు సాంగ దుర్గయ్య, దోమకొండ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగు నిర్మూలన మాత్రలు పిల్లలు విధిగా వేసుకోవాలి

చౌటకూరు, ఆగస్టు 3, ప్రభాతవార్త: జాతీయ నూలిపురుగుల దినోత్సవాన్ని పురష్కరించుకుని గురువారం మండలంలోని ఆయా గ్రామల్లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నూలిపురుగుల నివారణ మందు బిళ్లలను పంపిణీ చేశారు. మండల కేంద్రమైన చౌటకూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వార్మింగ్ డే సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డిలు విద్యార్థులకు అల్బెండజోల్ మందు బిళ్లలను పంపిణి చేశారు. హరిహరన్ వరప్ర సాద్, ఏఎన్ఎం సులోచన, ఆశా వర్కర్‌లు సునీత, శోభ, యాదమ్మ, స్వరూప, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఝరాసంగంలో..

ఝరాసంగం, ఆగస్టు 3, ప్రభాతవార్త: మండల కేంద్రమైన ఝరాసంగంలో గురువారం జాతీయ నూతి పురుగుల నివారణ దినోత్సవాన్ని జరుపుకున్నారు. గ్రామంలోని అంగన్‌వాడిలోని చిన్నారులకు, ప్రభుత్వ పాఠశాలల్లో 19 సంవత్సరాల లోపు విద్యార్థులకు అల్బెండజోల్ మందు బిళ్లలను అందచేశారు. పిహెచ్‌సి డాక్టర్ రమ్య విద్యార్థులకు మందు బిళ్లలను తినిపించారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు మాలిపటేల్ సంతోష్ రజిని ప్రియ పాటిల్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాలొత్గన్నారు.

సిద్దిపేట మున్సిపాలిటీ 42వ వార్డులో..

సిద్దిపేట రూరల్/కొహేడ, ఆగస్టు 3, ప్రభాతవార్త : సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని 42వ వార్డులో గురువారం కౌన్సిలర్ కాటం శోభరఘురామ్ అధ్వర్యంలో మంత్రి తన్నీరు హరీష్‌రావు అదేశాల మేరకు నులిపురుగు నిర్మూలన మాత్రలను గాయత్రి హైస్కూల్‌లో, అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలకు పంపిణీ చేశారు. పిల్లలు నులిపురుగు మాత్రలను విధిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎఎన్ఎం లక్ష్మీ, అంగన్‌వాడీ టీచర్ పుష్ప, కళ్యాణీ, అశా కార్యకర్త అనురాధ తదితరులు పాల్గొన్నారు.

కొహేడలో..

మండల పరిధిలోని కూరెళ్ల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో గురువారం సర్పంచ్ గాజుల రమేష్ చేతుల మీదుగా నులిపురుగుల మాత్రలు పంపిణీ చేశారు. ప్రతి విద్యార్థి నులిపురుగు నిర్మూలన కోసం మాత్రలను తప్పకుండా వేసుకోవాలన్నారు. అపరిశుభ్రత మూలంగానే పిల్లలకు నులిపురుగులు సంక్రమిస్తాయన్నారు. చేతి గోర్లను శుభ్రంగా ఉంచుకొవడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పరిశుభ్రమైన నీటిని తాగాలన్నారు. నులిపురుగుల మాత్రల పంపిణీని పిల్లలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు రేణుక కొమురయ్య, నాయకులు రవి, సంపత్, ఎఎన్ఎం ఎలీషా, ఉపాధ్యాయులు శ్రీనివాస్, శ్రీలత, సుమలత, సంగీత, అంగన్‌వాడీలు ముత్యాలు,శారద,ఆశ కార్యకర్తలు అంజలి, వసంత, జ్యోతి పాల్గొన్నారు.

చౌటకూర్‌లు విద్యార్థులకు నట్టల నివారణ మందు బిళ్లను అందచేస్తున్న వైద్య సిబ్బంది

విద్యార్థికి నట్టల నివారణ మందు బిళ్లను తినిపిస్తున్న డాక్టర్ రమ్య

పిల్లలకు నులిపురుగు మాత్రలను పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ శోభరఘురామ్

కాంగ్రెస్‌లో చేరిన నాయకులకు పార్టీ ఖండువాలు కప్పుతున్న మాజీ డిప్యూటీ సిఎం దామోదర్ రాజనర్సింహ

కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకులు

చౌటకూరు, 3, ప్రభాతవార్త: మండలంలోని చెక్రియాల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, 8వ వార్డు సభ్యులు గురువారం కాంగ్రెస్ పార్టీలో (సొంత గూటికి) చేరినట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నత్తి దశరత్ పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ సిద్దాంతాలు నచ్చక, అందోల్ నియోజకవర్గ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండటంతో కాంగ్రెస్ పార్టీలోకి కాంగ్రెస్ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఉమ్మడి రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహా సమక్షంలో బిఆర్ఎస్ నాయకులు చేరినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్‌లో బిఆర్ఎస్ నాయకులు రాజ్‌కుమార్, మల్లేశం, భాస్కర్, శివకుమార్, జై భాస్కర్, విజయ్‌కుమార్, టోని చిటుకుల విజయకుమార్, భాగయ్యల నేతృత్వంలో కాంగ్రెస్‌లో చేరిన వారికి మాజీ డిప్యూటీ సిఎం దామోదర్ రాజనర్సింహా పార్టీ ఖండువాలు కప్పి ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉప్పరి బాలరాజ్ నాయకులు పాల్గొన్నారు.

పంటల సాగుపై కార్యదర్శులకు అవగాహన

కంది, ఆగస్టు 3, ప్రభాతవార్త: పండ్ల తోటలు, ఆయిల్ ఫామ్‌సాగుపై పంచాయితీ కార్యదర్శులకు గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి చైతన్య మాట్లాడుతూ పంటల సాగుతో కలిగే ప్రయోజనాలపై వివరించారు. ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు సబ్సిడీపై బింధు సేద్యం, పంటల సాగుకు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల రైతులు ఏఓ, ఏఈఓల వద్ద పేర్లను రైతులు నమోదు చేసుకోవాలని మండల రైతులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపిపి సరళ పుల్లారెడ్డి, ఎంపిడిఓ, తహసీల్దార్, ఏపిఓ, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మంత్రిని విమర్శించే స్థాయి రాములకు లేదు

జహీరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త: మంత్రి హరీష్‌రావును విమర్శించే స్థాయి, అర్హత ఎంజి రాములుకు లేదని బిఆర్ఎస్ నాయకులు తేల్చి చెప్పారు. గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాజీ కౌన్సిలర్ నామ రవికిరణ్ పార్టీ నాయకులతో కలిసి మాట్లాడుతూ రాములు ఎదుగుదలకు తోడ్పాటు అందించి మంత్రి హరీష్‌రావును రాములు విమర్శించడం హేయమైన చర్యగా అభివర్ణించారు. మంత్రి హరీష్‌రావు జహీరాబాద్ ప్రాంత అభివృద్ధికి చేసిన కృషి ఎనలేనిదని, ఈ విషయం రాములుకు తెలియదా అని ప్రశ్నించారు. మాజీ మంత్రి స్వర్గీయ మహ్మద్ ఫరీదుద్దీన్ సూచనల మేరకు ఎంజి రాములును టిఆర్ఎస్‌లోకి ఆహ్వానించేందుకు మంత్రి హరీష్‌రావు రాములు ఇంటికి వెళ్లారు తనకు తానుగా రాములు గృహానికి పోలేదని గుర్తు చేశారు. ఎంఆర్ఎఫ్ కార్మికుల వేజ్ అగ్రిమెంట్‌కు మంత్రి హరీష్‌రావుకు ఎం సంబంధం అని, మంత్రి ప్రతిష్టను దిగజార్చేందుకు రాములు అసత్య ఆరోపణలు చేశారని, మరో మారు తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

పార్టీ విజయానికి కృషి చేస్తా : నారాయణ

జహీరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త: రాబోయే శాసన సభ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శాసన సభ తలుపులు తట్టేలా కార్యకర్తలతో కలిసి తన వంతు కృషి చేస్తానని కొత్తగా నియమితులైన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తట్టు నారాయణ అన్నారు. తనపై నమ్మకంతో మండల బాధ్యతలు అప్పగించిన నాయకులు నమ్మకం వమ్ము కాకుండా పని చేస్తానన్నారు. తన నియామకానికి కృషి చేసిన మంత్రి హరీష్‌రావు, ఎంపి బిబి పాటిల్, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, డిసిఎంఎస్ చైర్మనన మల్కాపురం శివకుమార్, ఇండస్ట్రియల్ చైర్మన్ మహ్మద్ తన్వీర్, పార్టీ నాయకులు, కార్యకర్తలకు తట్టు నారాయణ కృతజ్ఞతలు తెలిపారు.

గ్రూప్-2 వాయిదా వేసేలా ఒత్తిడి తేండి : సంజీవరెడ్డి

మనూర్/నారాయణఖేడ్, ఆగస్టు 3, ప్రభాతవార్త: లక్షల మంది నిరుద్యోగుల జీవితాలతో ముడపడి ఉన్న ఉద్యోగాల భర్తీకి నిర్వహించే గ్రూప్-2, జెఎల్ పరీక్షలు, గురుకుల పరీక్షల మధ్య వ్యవది లేకుండా వరుసగా పరీక్షలు నిర్వహిస్తే అభ్యర్థులు ఎలా పరీక్షలు రాస్తారని టిపిసిసి ఉపాధ్యక్షులు పట్లోళ్ల సంజీవరెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గురువారం సిఎల్‌పి నాయకులు మల్లు భట్టీ విక్రమర్కను తన నివాసంలో ఆయా జిల్లాల అభ్యర్థులతో కలిసి వినతి పత్రం అందచేసిన సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ పరీక్షలు వేరు వేరు మాసాల్లో నిర్వహించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని భట్టి విక్రమార్కకు వినతి చేసినట్లు పేర్కొన్నారు. గ్రూప్-2 పరీక్షలు 4 నెలలు వాయిదా వేస్తే కార్పోరేట్ స్థాయిలో కోచింగ్ అందుకునే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఆయా జిల్లాల నిరోద్యోగ అభ్యర్థులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి బీమా చెక్కు అందజేత

మిరుదొడ్డి, ఆగస్టు 3, ప్రభాతవార్త : మండల కేంద్రానికి చెందిన కొండ వెంకటేశం గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా బిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వం కలిగి ఉండడంతో గురువారం హైదరాబాద్‌లోని బిఆర్ఎస్ కార్యాలయంలో బాధిత కుటుంబానికి మంజూరైన రూ.2లక్షల చెక్కును అందజేశారు. మండల బిఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బోరం రాజేశ్వర్ పాల్గొన్నారు.

లెమన్ చిల్లీ ఫామ్స్ ఏర్పాటు

భారతదేశం అంతటా తాజా శుభ్రమైన సురక్షితమైన పండ్లు, కూరగాయలను ఉత్పత్తి చేయడానికి సరఫరా చేయడానికి కొండా లక్ష్మణ్ తెలంగాణ స్టేట్ హర్టికల్చర్ యూనివర్శిటీతో కలిసి లెమన్ చిల్లీ అనే అత్యాధునిక హైడ్రోపోనిక్ ఫామ్ ఇటీవల భాగస్వామ్యం కుదుర్చుకుంది. నాణ్యమైన ఉత్పత్తులను పండించడం సరసమైన ధర భారతదేశం అంతటా పండ్లు, కూరగాయలను సులభంగా పొందడం హైడ్రోపోనిక్ వ్యవసాయం యొక్క అవగాహన,ప్రయోజనాలను వ్యాప్తి చేయడానికి రెండు పార్టీలు భాగస్వామ్యాన్ని ఏర్పరుచుకున్నాయి.

ఆయిల్ ఫామ్ సాగు-రైతుల ఇంట్లో సిరిసంపదలు

-ఆయా గ్రామాల్లో రైతులకు ఏఈఓల అవగాహన

న్యాల్‌కల్, ఆగస్టు 3, ప్రభాతవార్త: ఆయిల్ ఫామ్ సాగుతో రైతుల ఇండ్లు సిరిసంపదలతో తులతూగుతాయని మండల వ్యవసాయ అధికారి ఎన్ లావణ్య పేర్కొన్నారు. గురువారం మండలంలోని టేకూర్, మల్గి, మామిడ్గి, డప్పూర్, గుంజోటి, హుసెల్లి, మరియంపూర్ తదితర గ్రామాల్లో ఏఈఓలు రైతులకు ఆయిల్ ఫామ్‌సాగుతో కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారని ఏఓ లావణ్య వివరించారు. అధికంగా వంట నూనె దిగుబడి ఇస్తున్న ఆయిల్ ఫామ్ పంటను ప్రతి రైతు సాగు చేసుకోవాలని, పంట సాగుకు ప్రభుత్వం చేయుత అందిస్తోందన్నారు. పంటను సాగు చేసే ఎస్సీ, ఎస్టీ రైతులకు 100 శాతం, బిసిలకు 90 శాతం సబ్సిడీపై డ్రిప్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. టీనెర హైబ్రిడ్ వంగదాన్ని సైతం రైతులకు అందచేస్తామన్నారు. పంట సాగును ప్రారంభించిన మొదటి మూడు సంవత్సరాలు అంతర పంటలు సాగుచేసుకోవచ్చని, అంతర్ పంట సాగు ఎకరానికి ప్రతి సంవత్సరం 4200వందల రూపాయలను 4 సంవత్సరాల వరకు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు. పంటల సాగుకు ఆసక్తి ఉండి నీటి సౌకర్యం ఉన్న రైతుల తమ పేర్లను తమ క్లస్టర్ ఏఈఓలకు, ఎంఏఓలకు ధరఖాస్తు చేసుకోవాలన్నారు. పంట సాగు చేసుకుంటే ఎకరానికి 1లక్ష 80 వేల రూపాయల వరకు ఆదారం వస్తుందని, పంట మార్కెట్‌కు ఝరాసంగంలోని గోద్రెజ్ అగ్రోవేట్ కంపెనీలు రైతుల నుంచి అగ్రిమెంట్ చేసుకుంటారన్నారు. అవకాశాన్ని అర్హత ఉన్న రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏఓ లావణ్య వివరించారు.

రామాయంపేట రెవెన్యూ డివిజన్ గురించి అసెంబ్లీలో ప్రస్తావిస్తా : ఎమ్మెల్యే ఈటల

రామాయంపేట,ఆగస్టు 3, ప్రభాతవార్త:తెలంగాణ రాష్ట్రంలో రెండు దశాబ్దాలుగా అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం రామాయంపేట ప్రాంత అభివృద్ధికి ఎంత మాత్రం కృషి చేయలేదని, ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక అయిన రెవెన్యూ డివిజన్ ప్రకటిస్తామని చెప్పి మంత్రి హరిష్‌రావు మాట తప్పారని, బిజెపి పార్టీకి చెందిన హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటేల రాజేందర్ ఆరోపించారు. రామాయంపేటను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని చేస్తున్న రిలే నిరాహార దీక్షలు గురువారం నాటికి 130వ రోజులకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా స్థానిక జేఏసి నాయకులు ఈటేల రాజేందర్‌ను కలిసి ఈ ప్రభుత్వంలో జరిగే ఆఖరి శాసనసభ సమావేశంలో రామాయంపేటను రెవెన్యూ డివిజ్ ప్రస్తావన తిసు